2018.. జోష్


- నూతన సంవత్సరంపై ఆసక్తి కనబరుస్తున్న ప్రజలు
- జిల్లాలో వెలసిన కేకుల విక్రయ కేంద్రాలు ప్రత్యేక దుకాణాలు

సంగారెడ్డిలో ఓ బేకరీలో కేకులు కొనుగోలు చేస్తున్న యువతులు



5 లో

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



సంగారెడ్డి
20
సోమవారం 1 జనవరి 2018

అయ్యప్ప పడిపూజలో జగ్గారెడ్డి

- కొడుకు భరత్‌సాయిరెడ్డితో కలిసి పూజ చేసిన మాజీ ఎమ్మెల్యే



సంగారెడ్డిలోని తన నివాసం ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మండపం వద్దకు అయ్యప్పస్వామి విగ్రహాన్ని తీసుకువస్తున్న మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి



అయ్యప్ప స్వామి విగ్రహానికి కొడుకు భరతసాయి రెడ్డితో కలిసి పూజలు చేస్తున్న జగ్గారెడ్డి



పూజ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి హారతి ఇస్తున్న జగ్గారెడ్డి

7 లో

కొత్త ఏడాదికి ఆశల స్వాగతం!

- జిల్లాలో ఇంకా డబుల్‌బెడ్‌రూం ఇళ్లకు రాని మోక్షం
- ఏడాది గడిచినా ముందుకు రాని కాంట్రాక్టర్లు
- 2018లోనైనా ప్రాధాన్యం వచ్చేనా?
- అభివృద్ధి పనులు వేగిరమయ్యేనా ?

5 లో

జహీరాబాద్‌లో పునాదుల స్థాయిలో ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లు



రోడ్డు విస్తరణలో భూమి, ఇల్లు పోతాయన్న మనస్తాపంతో

రైతు ఆత్మహత్యాయత్నం

- రైలు చక్రాల కింద చితికిపోయిన కుడి చేయి
- రూ.5 కోట్ల విలువ చేసే ఆస్తులు నష్టపోతున్నానని ఆవేదన
- రామచంద్రాపురం మండలం ఈదులనాగులపల్లిలో ఘటన

4 లో



రైతు నాయికోడి ప్రభు

పద్మాదేవేందర్‌రెడ్డితో టీఆర్‌ఎస్ నాయకుల సమావేశం

▸ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై చర్చ

నర్సాపూర్, డిసెంబరు31: నర్సాపూర్ నియోజకవర్గంలోని టీఆర్‌ఎస్ పార్టీలో ఈ మధ్య జరుగుతున్న పలు పరిణామాలపై పలువురు టీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం ఉప సభాపతి పద్మాదేవేందర్‌రెడ్డితో ఉదయం హైదరాబాద్‌లోని ఆమె స్వగృహంలో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మురళీధర్ యాదవ్, రాష్ట్ర నాయకుడు కిషన్‌రెడ్డి కూడా హాజరైనట్లు తెలిసింది. నియోజకవర్గంలో ఈ మధ్య పార్టీలో నాయకుల మధ్య కొనసాగుతున్న విబేధాలతో పాటు నియోజకవర్గ ఇన్‌చార్జి ఉమ్మన్నగారి దేవేందర్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కార్యకర్తల అసంతృప్తిపై చర్చించినట్లు తెలిసింది.

విశ్వవ్యాప్తంగా జరుపుకునే

ఒకే ఒక పండుగ నూతన సంవత్సరం



కొమురవెల్లి రూరల్: కొత్తసంవత్సరం కొత్త ఆశలతో, కొంగొత్త ప్రణాళికలతో మరోమారు ముందుకు వచ్చింది.పాత సంవత్సరంలోని తప్పులను సవరించడానికి, 2018 ప్రారంభమయింది. పన్నెండు నెలల వయసున్న 2017కు వీడ్కోలు పలుకుతూ నవ ఆంగ్ల సంవత్సరం పురుడు పోసుకుంది. ప్రాంతాలు, రాష్ట్రాలు, జాతులు, మతాల ఆధారంగా నూతన సంవత్సరాలు విడివిడిగా ఉన్నా ఈ ఆంగ్ల నూతన సంవత్సర వేడుక మాత్రం ప్రపంచవ్యాప్తంగా అంగరంగవైభవంగా జరుపుకోవడానికి రంగం సిద్ధమైంది. క్రీస్తుశకం 1600 సంవత్సరంలో స్కాట్లాండ్ మొట్ట మొదటిసారిగా ఈ వేడుకను నిర్వహించింది. అది మొదలు ప్రపంచవ్యాప్తంగా ప్రతియేటా ఈ ఉత్సవం వైభవంగా నిర్వహిస్తున్నారు. సరిగ్గా మధ్య రాత్రి పన్నెండు గంటలకు, రంగురంగుల దీపకాంతులు వెదజల్లే బాణసంచా పేల్చి, సన్నిహితులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి కొత్త సంవత్సరానికి స్వాగతం పలకడం సంప్రదాయంగా వస్తోంది. కొత్త క్యాలెండర్ ప్రారంభమయ్యే ఈ సంవత్సరానికి సంబంధించిన కొన్ని విశేషాలు చూద్దాం

▸ మొదట తయారుచేసిన క్యాలెండర్‌లో 304 రోజులు పదినెలలుగా విభజింపబడి ఉండేవి. అవి మార్టియస్, ఏప్రిలిస్, మేలిస్, జూనియస్, క్వింటిలిస్, సెక్స్టిలిస్, సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్, డిసింబర్. జనవరి,మార్చి నెలలను ఆ తరువాత కలిపారు.

▸ రోజులు, వారాలు, నెలలను గురించిన సమాచారాన్ని అందించే క్యాలెండర్ అనే పదం రోమన్ పదానికి పిలవడం, నమోదు చేయడం అని అర్థం. చంద్రుని ఆగమనాన్ని ఆధారంగా చేసుకొని కాలెండర్ తయారుచేసారనేది ఒక నమ్మకం.

▸ అదనంగా వచ్చే రోజును సవరించడానికి ఆగస్టస్ అనే వ్యక్తి ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి ఫిబ్రవరిలో 29రోజులను చేర్చి, లీపు సంవత్సరంగా పేరు పెట్టాడు.

▸ రెండు తలలు గల జానస్ అనే రోమన్ దేవుడిని గుర్తు చేస్తూ జనవరి, ఫిబ్రూ అనే పండగ జరిగే సమయం కనుక ఫిబ్రవరి, మార్స్ అనే దేవత ప్రీతికరం కాబట్టి మార్చ్, తెరుచుకొను అనే అర్థాన్నిచ్చే అపిరైర్ అనే లాటిన్ పదం భూమికగా ఏప్రిల్, మయా అనే రోమన్ దేవత పేరు మీద మే, జీవించాలని ఆశీర్వదించే జునో అనే దేవత గుర్తుకోసం జూన్, జులై, ఆగస్టస్ అనే రాజు జ్ఞాపకార్థం ఆగస్ట్, రోమన్ భాషలో అంకెలైన సెప్టమ్, ఆక్టో, నోవెమ్, డీసెమ్ అనే పదాల మీదుగా సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్, డిసెంబర్ లుగా సంవత్సరంలోని నెలలకు పేరుపెట్టారు.

▸ గ్రహాలస్థితిని అనుసరించి నెలలోని వారాలకు పేరుపెట్టడం జరిగింది. సూర్యుడి రోజును సండేగా, చంద్రుడి రోజు మండేగా, అంగారకుడికి సంబంధించి ట్యూస్ డే గా,బుధుడికి సంబంధించి వెన్నస్ డేగా, గురుగ్రహానికి సంబంధించి థర్స్ డేగా, శుక్రుడికి ఫ్రై డేగా, శనికి సంబంధించి సాటర్ డేగా పిలిచారు.

▸ ఇంగ్లీషు క్యాలెండర్ ప్రకారం జనవరితో మొదలయ్యే నూతన సంవత్సరం, హిందూ మతానికి ఉగాదితో మొదలయ్యే చైత్రమాసంతోనూ, ముస్లిం సోదరులకు మొహర్రం నెలతోనూ ప్రారంభమవుతుంది.

▸ భిన్నత్వంలో ఏకత్వం ప్రదర్శించే భారతదేశంలో వేరు వేరు ప్రాంతాల్లో, వేరు వేరు సమయాల్లో, వేరు వేరు పేర్లతో నూతన సంవత్సరం ప్రారంభం కావడం విశేషం. సూర్య చంద్రుల చలనాల ఆధారంగా ఈ సమయ సందర్భాలు నిర్ణయింపబడ్డాయి.

వివిధ రాష్ట్రాల్లో

నూతన సంవత్సరాలిలా..

- కేరళ, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్‌ల్లో ఉగాదిగా,
- మహారాష్ట్ర, గోవా, కొంకణ్‌ల్లో గుడి పడ్వాగా,
- మణిపూర్‌లో చెవియోబాగా,
- కాశ్మీర్ లో నవ్‌దేశ్‌గా,
- జమ్ములో నవ్‌రాత్‌గా
- సింధూలో చేటిచంద్‌గా,
- ఉత్తర మధ్య భారతంలో వైశాఖీగా,
- అస్సాంలో రంగలి బాహూగా,
- తమిళనాడులో చితిరాయ్ విషుగా,
- ఒడిస్సాలో బిషువీగా,
- బెంగాల్‌లో పోయిలా బోయిషక్‌గా
- గుజరాత్‌లో బెస్తు వారస్‌గా

దుర్గమ్మ సన్నిధిలో.. సందడి

▸ ఏడుపాయల్లో పోటెత్తిన భక్తులు

పాపన్నపేట: వనదుర్గమ్మ సన్నిధిలో డిసెంబర్ 31 సందడి నెలకొంది. 2017 సంవత్సరానికి వీడ్కోలు పలికి 2018లోకి అడుగిడుతున్న సందర్భంగా ఆదివారం భక్తులు ఏడుపాయలకు పోటెత్తారు. ఉదయం నుంచి అమ్మవారి దర్శనం కోసం బారులు తీరారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంతం కిటకిటలాడింది. మహిళలు బోనాలు సమర్పించి ఒడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకోగా మరికొందరు తలనీలాలు ఇచ్చి తమ భక్తిని చాటుకున్నారు. ఇదిలా ఉండగా డిసెంబర్ 31 వేడుకలను కూడా అమ్మవారి సన్నిధిలో జరుపుకోవడానికి భక్తులు సంసిద్ధులయ్యారు. భక్తుల రాకతో కాటేజీలన్నీ కిక్కిరిసిపోయాయి. అడుగడుగునా డేరాల్లో భక్తులు కొలువుదీరారు. డిసెంబర్ 31 సందర్భంగా విందు వినోదాల్లో భక్తులు మునిగితేలారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు చేపట్టారు.

అమ్మవారికి ఒడిబియ్యం సమర్పిస్తున్న భక్తులు →





పూజలు అందుకుంటున్న దుర్గామాత

రైలు ఎక్కుతూ జారిపడి వ్యక్తి మృతి

జహీరాబాద్, డిసెంబర్ 31: బిహార్ రాష్ట్రానికి చెందిన నోమిలిలాల్(35) ఆదివారం జహీరాబాద్ రైల్వేస్టేషన్‌లో ఉదయం 9.30గంటలకు బీదర్ వైపు వెళ్తున్న రైలును ఎక్కుతు అదుపుతప్పి కాలుజారి పడి మృతి చెందినట్లు రైల్వే ఎస్ఐ వెంకట్‌రాంనాయక్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



మృతి చెందిన నోమిలిలాల్

గంజాయిని తరలిస్తున్న వ్యక్తుల అరెస్టు

సంగారెడ్డి రూరల్, డిసెంబర్ 31 : సదాశివపేట మండలం పెద్దాపూర్ వద్ద గంజాయి తరలిస్తున్న నిందితులను శనివారం టాస్క్ ఫోర్స్ అధికారులు అరెస్టు చేశారు. ఎక్సైజ్ సీఐ, జిల్లా టాస్క్ ఫోర్స్ శ్రీనివాస్‌రెడ్డికి అందిన సమాచారం మేరకు సిబ్బంది పెద్దాపూర్ పెట్రోల్ బంక్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించగా ఆటో టీఎస్ 15యూసీ 3479 నెంబరు గల ఆటోలో 10.2 కిలోల ఎండు గంజాయిని కలాలి మహేశ్‌గౌడ్, బోయిని సురేష్, లంకల రాజేష్‌ను అరెస్టు చేసి ఆటో, గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులు మునిపల్లి మండలం కమ్మంపల్లి గ్రామానికి చెందినవారని తెలిపారు. గంజాయి విలువ రూ. 3లక్షల వరకు వరకు ఉంటుందని సీఐ శ్రీనివాస్‌రెడ్డి వివరించారు. నిందితుడిని విచారణ నిమిత్తం సంగారెడ్డి స్పెషల్ ఎక్సైజ్ అధికారులకు అప్పగించినట్టు తెలిపారు.

ఐదుగురు ఎస్ఐలకు సీఐలుగా పదోన్నతులు



పదోన్నతులు పొందిన ఎస్ఐలను అభినందిస్తున్న ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి

సంగారెడ్డి రూరల్, డిసెంబరు 31 : జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఎస్ఐలుగా విధులు నిర్వహిస్తున్న ఎస్ఐలకు సీఐలుగా పదోన్నతులు వరించాయి. విధుల్లో నీతినిజాయితీగా ఉంటూ ఎస్ఐలుగా విశిష్ట సేవలందించి పోలీసు శాఖకు పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చిన ఎస్ఐలు భరత్ కుమార్, శివలింగం, వెంకటేశ్వరుర్లు, రాజశేఖర్, లాలూనాయక్‌లకు సీఐలుగా పదోన్నతులు లభించాయి. ఈ క్రమంలో వారు ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. పదోన్నతులు పొందిన ఎస్ఐలకు మూడు స్టార్లను తొడిగి అభినందించారు.

ఉత్తమ రైతుగా నరహరిరెడ్డి



నరహరిరెడ్డిని సన్మానిస్తున్న మంత్రులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఈటెల

సంగారెడ్డి రూరల్, డిసెంబరు 31 : ఉత్తమ రైతుగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పి.నరహరిరెడ్డి ఎంపికయ్యారు. రైతు కుటుంబంలో జన్మించిన నరహరిరెడ్డి అన్నదాతలకు అందించిన సేవలకు గాను ఉత్తమ రైతుగా గుర్తించి అవార్డుని అందజేశారు. ఈ మేరకు ఆయనను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ ఘనంగా సన్మానించి ఆవార్డుని అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ శాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర చైర్మన్ కృపాకర్‌రెడ్డి, నాయకులు వైద్యనాథ్, ఏవో ఏవిజీకే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

‘స్వచ్ఛ’తకు పురస్కారం

కౌడిపల్లి, డిసెంబరు 31: ఉన్నత్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని కలెక్టర్ భారతి హోళికేరి ప్రత్యేక చొరవతో జిల్లాలో విస్తృతంగా చేపట్టారు. పథకం ప్రారంభమైన 6నెలల్లోనే భుజరంపేట గ్రామంలో 100శాతం మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తిచేసి 2017లో న్యూఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం నుంచి స్వచ్ఛభారత్ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ ఏడాది ముగుస్తున్న సందర్భంగా నాటి స్మృతులను గుర్తుకు తెచ్చుకుందాం. భుజరంపేటతో పాటు పంచాయతీ పరిధిలోని వెంకటాపూర్(బీ), మనంతాయిపల్లి తండాల్లో దృష్టి సారించారు.

రోడ్డు విస్తరణలో భూమి, ఇల్లు పోతాయన్న

మనస్తాపంతో రైతు ఆత్మహత్యాయత్నం

- రైలు చక్రాల కింద చితికిపోయిన కుడి చేయి
- రోడ్డు పరిధిలోకి మొత్తం రూ.5కోట్ల విలువ చేసే ఆస్తులు
- నష్టపరిహారాన్ని నిర్ధారించని ప్రభుత్వం
- రామచంద్రాపురం మండలం ఈదులనాగులపల్లిలో ఘటన

రామచంద్రాపురం, డిసెంబర్ 31: ఐదు కోట్ల విలువ చేసే ఆస్తులు నూతనంగా ఏర్పాటు చేస్తున్న రేడియల్ రోడ్డులో పోతున్నాయన్న మనస్థాపంతో ఓ రైతు వేగంగా వస్తున్న రైలుకు ఎదురెళ్లి ఆత్మహత్యకు యత్నించిన సంఘటన రామచంద్రాపురం మండల పరిధిలోని ఈదులనాగులపల్లి గ్రామంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం



రోడ్డులోకి వస్తున్న ఇంటి స్థలాలు



రైతు నాయికోడి ప్రభు



ప్రభు ఇల్లు

ప్రకారం. గ్రామానికి చెందిన నాయికోడి ప్రభు(50) పేయింటింగ్ పనితో పాటు స్థానికంగా వ్యవసాయ పనులు నిర్వహిస్తున్నాడు. పేదరికం కారణంగా ఉన్న ఒక్క కుమారుడిని చదువు మాన్పించి ట్రాక్టర్ డ్రైవర్‌గా పనులకు కుదిర్చాడు. కూతురు ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి విద్యను అభ్యసిస్తుంది. ప్రభుత్వం తెల్లాపూర్ గ్రామం నుంచి అవుటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) ను కలుపుతూ రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం కొండకల్ గ్రామం వరకు రూ.270 కోట్లతో 180 ఫీట్ల వెడల్పుతో రేడియల్ రోడ్డు ఎక్స్‌టెన్షన్ 7ను ఏర్పాటు చేస్తుంది. రోడ్డు ఏర్పాటుకు సంబంధించి అధికారులు ఇప్పటికే సర్వేలు నిర్వహించి నక్షలు తయారు చేశారు. ప్రభు కుటుంబ సభ్యులకు గ్రామంలోని సర్వే నంబరు 137 మూడు ఎకరాల భూమి, ఒక రేకుల ఇళ్లు ఉంది. ప్రభు కుటుంబ సభ్యులకు చెందిన వ్యవసాయ భూమి ఈదులనాగులపల్లి రైల్వేస్టేషన్‌కు దగ్గర్లో ఉండటంతో ఎకరం భూమి మార్కెట్లో సుమారు మూడు కోట రూపాయల వరకు ధర పలుకుతుంది. ఇళ్ల స్థలాలు కూడా గజం రూ.8 వేల నుంచి రూ.10 వేల వరకు ధర పలుకుతున్నాయి. ఇటీవల అధికాలు రోడ్డుకు సంబంధించి హద్దులను ఏర్పాటు చేశారు. రోడ్డులోకి ప్రభు కుటుంబ సభ్యుల 1.5 ఎకరాల నుంచి 2 ఎకరాల వ్యవసాయ భూమి, ఇళ్లు, రెండు ప్లాట్లు వస్తున్నాయి. వీటి విలువ సుమారు ఐదు కోట్ల వరకు ఉంటుంది. మూడు ఎకరాల భూమిలో రెండు ఎకరాలు పోగా, ఉన్న ఎకరంలో నలుగురు అన్నదమ్ములకు ఒక్కొక్కరికి కేవలం పది గుంటలు మాత్రమే వస్తుంది. దీంతో భవిష్యత్తులో కుటుంబ పోషణ ఎలా అన్న ఆలోచనకు ప్రభు వచ్చాడు. శనివారం రాత్రి తెల్లాపూర్ వద్ద ఎదురుగా వస్తున్న రైలుకు ఎదురువెళ్లి ఆత్మహత్యకు యత్నించాడు. అదృష్టవశాత్తు ప్రభు పట్టాల బయటపడటంతో కుడి చేతిని పోగొట్టుకుని ప్రాణాలతో బయటపడ్డాడు. బాదితుడిని చికిత్స నిమిత్తం రైల్వే పోలీసులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. అధికారులు రోడ్డులో భూములు కోల్పోతున్న వారికి ఎంత నష్టపరిహారం చెల్లిస్తారో అన్న విషయంలో స్పష్టత ఇవ్వకపోవడం వల్లే రైతులు ఆందోళన చెందుతున్నారని మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి.మల్లేశంగౌడ్ పేర్కొన్నారు. రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం విషయంలో ముందస్తు సమాచారం అందిస్తే ఇలాంటి సంఘటనలు పునరావృతం కావని పేర్కొన్నారు.

మళ్లీ చుక్కల నంటిన ఉల్లి

- కొనుగోలుకు జంకుతున్న వినియోగదారులు

నారాయణఖేడ్, డిసెంబరు 31: ఉల్లి ధర మళ్లీ చుక్కల నంటడంతో కొనుగోలు చేయడానికి జనాలు జంకుతున్నారు. ప్రతి ఒక్కరూ కూరగాయల నుండి స్నాక్స్ తినె సమయంలో ఉల్లి పాయలను ఉపయోగిస్తారు. ఉల్లి పాయలు లేనిదే బుక్క నోట్లోకి దిగదు. ప్రస్తుతం ఉల్లి ధర భారీగా పెరగడంతో ఎలా కొనుగోలు చేయాలో... భోజనం చేయాలో... తెలియడం లేదని వినియోగదారులు వాపోతున్నారు.

ఇటీవలి వరకు ఉల్లి ధర నిలకడగా ఉన్నప్పటికీ గత పక్షం రోజులుగా ధర రెట్టింపు అయిందని పలువురు పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లాలనే నారాయణఖేడ్ ప్రాంతం ఉల్లి పంట సాగుకు ప్రసిద్ధి. ఈ ప్రాంతంలో పండిన ఉల్లి పంటకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంటుంది. అయినప్పటికీ స్థానికంగా ఉల్లి గడ్డలను నిల్వ ఉంచుకునే సదుపాయం లేక పోవడంతో రైతులు పంట పండగానే మార్కెట్లో వచ్చిన ధరకు విక్రయిస్తుంటారు. . ప్రస్తుతం రైతుల వద్ద ఉల్లి నిల్వలు లేక పోవడంతో వ్యాపారులు ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసి విక్రయిస్తున్నారు. ఇటీవలి వరకు



నారాయణఖేడ్ లో విక్రయానికి సిద్ధంగా ఉన్న ఉల్లి

కిలో రూ.20 వరకు విక్రయించినప్పటికీ ప్రస్తుతం మార్కెట్‌లో కిలో రూ.40 చొప్పున విక్రయిస్తున్నారు. ఇంకా ధర పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు అంటున్నారు. గతంలో ఉల్లి ధర పడిపోవడంతో రైతులు ఉల్లి పంటను తక్కువగా సాగు చేశారు. దీంతో మళ్లీ ధరలు పెరుగడంతో ఈ మారు అధికంగా సాగు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.

ఏదిఏమైనా ఉల్లి ధరకు మళ్లీ రెక్కలు రావడం జనాలు కొనుగోలు చేసేందుకు భయపడుతున్నారు.

నిల్వలు లేక పోవడంతోనే ..

– సాయిరెడ్డి, రైతు,అనంతసాగర్

తాము ఉల్లి పంటను పండించి మార్కెట్‌లో విక్రయించడంతో తమ వద్ద ప్రస్తుతం ఉల్లి నిల్వలు లేవు. తమ వద్ద నిల్వలు పూర్తి కావడంతో వ్యాపారులు ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు.

అభివృద్ధికి కేరాఫ్ మల్కాపూర్

- స్ఫూర్తిదాయకంగా యువకుల ఉత్సాహం
- 100వారాల స్వచ్ఛభారత్ దీక్ష పూర్తి
- మారిపోయిన గ్రామం రూపురేఖలు
- 2017లో పెరిగిన సందర్శకుల తాకిడి

తూప్రాన్ రూరల్, డిసెంబరు 31: తూప్రాన్ మండలంలోని మల్కాపూర్ గ్రామం ప్రజల సమష్టి కృషి, అదికారుల ప్రోత్సాహంతో ఆదర్శంగా ఎదుగుతున్నది. గ్రామాభివృద్ధిలో యువకుల పాత్ర ఎంతో కీలకంగా పని చేస్తోంది. మేకిన్ మల్కాపూర్ యూత్ ఈ ఏడాది 100వారాల పాటు స్వచ్ఛ భారత్ దీక్షను చేపట్టి విజయవంతం చేశారు. నూరు వారాల పండుగ కార్యక్రమానికి కలెక్టర్ భారతి హాజరై యువకులను సన్మానించారు. రిపబ్లిక్ డే మల్కాపూర్‌కు జిల్లాస్థాయి అవార్డు దక్కింది. గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న యువకులకు ఉమ్మడి జిల్లా బెస్ట్ యూత్ అవార్డు లభించింది. యువకులు సొంత ఖర్చులతో ఈ యేడు గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన ఓ దాత వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు తక్కువ ధరకు స్వచ్ఛమైన నీటిని సరఫరా చేస్తున్నారు. ప్రజలు సేద తీర్చుకోవడానికి చక్కని రాక్ గార్డెన్ రూపు దిద్దుకుంది. అక్టోబరులో మంత్రి హరీశ్‌రావు, ఉప సభాపతి పద్మారెడ్డి, ఎంపీ ప్రభాకర్‌రెడ్డి గ్రామాన్ని సందర్శించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ యేడాదిలోనే కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శులు సురభి రాయ్, హిమాన్సు, సహాయ కార్యదర్శి బాల ప్రసాద్, ట్రెయినీ ఐఏఎస్ అధికారుల బృందం, ఉత్తరప్రదేశ్ ప్రత్యేక అధికారుల బృందం గ్రామాన్ని సందర్శించారు.

కొత్త ఏడాదికి ఆశల స్వాగతం!

- జిల్లాలో ఇంకా డబుల్‌బెడ్‌రూం ఇళ్లకు రాని మోక్షం
- ఏడాది గడిచినా ముందుకు రాని కాంట్రాక్టర్లు
- 2018లోనైనా ప్రాధాన్యం వచ్చేనా?
- అభివృద్ధి పనులు వేగిరమయ్యేనా ?

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి)

నేటితో 2018 సంవత్సరంలోకి అడుగిడుతున్నాం. ఈ సంవత్సరంలోనైనా అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమై, జిల్లాకు గుర్తింపు రావాలని ప్రజలు ఆశిస్తున్నారు. అలాగే జిల్లాల పునర్విభజనలతో ప్రాధాన్యం కోల్పోయిన ఈ జిల్లాకు ఈ ఏడాదిలో సముచితస్థానం లభించాలని రాజకీయ పార్టీలు, ప్రజలు ప్రతినిధులు కోరుకుంటున్నారు. అభివృద్ధిపరంగా అన్ని జిల్లాలకు సమాన అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వం వాటిని సకాలంలో పూర్తి చేయించలేకపోవడం టీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులకు కూడా సమస్యలను తెచ్చిపెడుతున్నది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు జిల్లాలోని ఏ నియోజకవర్గంలోనూ పూర్తి కాలేదు. రెండు విడతల్లో జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్లను మంజూరు చేసింది. వీటిని ఏడాది గడుస్తున్నా ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో ఇబ్బందులు ఎదురవతున్నాయి. సంగారెడ్డి నియోజకవర్గంకు సంబంధించి కొండాపూర్ మండలంలో ఇళ్ల నిర్మాణం ఇప్పుడిప్పుడు ఒక దశకు చేరుకుంటున్నది. మిగిలిన నియోజకవర్గాలలో వీటి నిర్మాణం అంతంత మాత్రంగానే ఉన్నది. పటాన్‌చెరు నియోజకవర్గంలోనైతే కాంట్రాక్టర్ సమస్యతో వీటి నిర్మాణాలు మొదలు కాలేదు. ఇళ్ల నిర్మాణ ధరలు పెంచితేనే కాంట్రాక్టర్లు ముందుకు వచ్చి, త్వరితగతిన పూర్తి చేసే అవకాశాలున్నాయని టీఆర్‌ఎస్ ఎమ్మెల్యే ఒకరు తెలిపారు. అయితే ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకవెళ్లి, ఒప్పించే పరిస్థితి ఎమ్మెల్యేలకు ఉన్నట్టు కనిపించడం లేదు.



నారాయణఖేడ్‌లో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లు

పూర్తికాని 'మిషన్‌కాకతీయ'

మిషన్ కాకతీయలో రెండు, మూడు విడతలలో చేపట్టిన పనులు ఇంకా పూర్తి కాలేదు. అప్పుడే నాలుగో విడత పనులు మొదలు పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. నాలుగో విడతలో చేపట్టేందుకు 206 పనులకు ప్రభుత్వం ఇటీవలే సుమారు నలభైకోట్ల రూపాయలను మంజూరు చేసింది. షెడ్యూలు ప్రకారం ఈ పనులను జనవరిలో మొదలు పెట్టాల్సి ఉన్నది. ఈ పనులన్నీ ఈ యేడాదైనా పూర్తయి, తమ సాగు అవసరాలకు నీరు లభిస్తుందన్న ఆశలో రైతాంగం ఉన్నది.

రాజకీయ ప్రాధాన్యమేదీ ?

ప్రభుత్వం వద్ద జిల్లాకు రాజకీయ ప్రాధాన్యం లేకపోవడమే ఇలాంటి సమస్యలకు కారణమవుతున్నది. జిల్లాల పునర్విభజనలతో ఉమ్మడి జిల్లాకు చెందిన నీటిపారుదల శాఖ మంత్రి టి.హరీష్‌రావు ఇప్పుడు ఎక్కువగా సిద్దిపేట జిల్లా అభివృద్ధిపైనే ప్రధాన దృష్టి కేంద్రీకరిస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా సిద్దిపేట జిల్లాకే చెందిన వారవడంతో అభివృద్ధి ఊపందుకుంటున్నది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై తరచూ సమీక్షలు నిర్వహిస్తున్నారు. రాజకీయంగా పార్టీ నాయకులు పలువురికి రాష్ట్రస్థాయి పదవులు దక్కాయి. అలాగే మెదక్ జిల్లాకు డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డితోపాటు ఇద్దరు నేతలు రాష్ట్రస్థాయి పదవులలో కొనగుతున్నారు. సంగారెడ్డి జిల్లాకు వస్తే అధికారపరంగా రాష్ట్రస్థాయి పదవులు ఎవరికీ రాలేదు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మాత్రం ఉన్నారు. అయితే వీరు తమ తమ నియోజకవర్గాలలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగిరం చేయలేకపోతున్నారు. ఆయా కార్యక్రమాల అమలు కోసం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చెబితే జిల్లా, డివిజన్ స్థాయి అధికారుల నుంచి ఆశించిన సహకారం అందడం లేదు. అధికారుల వైఖరితో వారు అసంతృప్తితో ఉన్నా, ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో కనిపిస్తున్నారు. కొత్త సంవత్సరంలోనైనా అభివృద్ధి సంక్షేమం, రాజకీయరంగాల్లో సంగారెడ్డి జిల్లా మిగతా జిల్లాలతో పోటీపడి, సాధించాలని జిల్లా ప్రజానీకం కోరుకుంటున్నది.

నూతన సంవత్సర జోష్

- ఉత్సాహం ఉల్లాసంతో యువత కేరింత
- సాంస్కృతిక కార్యక్రమాలతో దద్దరిల్లిన 'గీతం' ప్రాంగణం
- మిన్నంటిన ఉత్సాహం
- పాత సంవత్సరానికి వీడ్కోలు
- కోటి ఆశలతో కొత్త సంవత్సరానికి ఆహ్వానం

పటాన్ చెరు రూరల్ : డిజేల హోరు, యువత కేరింత, దద్దరిల్లిన సాంస్కృతిక కార్యక్రమాలతో ఆదివారం గీతం ప్రాంగణం ఉత్సాహంగా ఉల్లాసంగా మారింది. విద్యార్థుల ఆటపాటలతో ఆదివారం గీతం ప్రాంగణంలో విద్యార్థులు పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి కోటి ఆశలతో స్వాగతం పలుకుతూ ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలతో గీతం ప్రాంగణం కొత్త శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు పరస్పర శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఉత్సాహంగా గడిపారు. గత సంవత్సర అనుభవాలను వారు నెమరు వేసుకోవడంతో పాటు నూతన సంవత్సరంలో సాధించాల్సిన ప్రణాళికలను కూడా ఈ సందర్భంగా వారు చర్చించారు. గీతం ప్రొఫెసర్ డైరెక్టర్ ఎన్.శివప్రసాద్, రెసిడెంట్ డైరెక్టర్ డివివీఎస్ వర్మ తదితరలు విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



గీతంలో యువత కేరింత

భారీగా వెలసిన కేకుల విక్రయ కేంద్రాలు

జోగిపేట, డిసెంబర్ 31: నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలకు ప్రజలు అమితాసక్తిని అకనపరుస్తున్నారు. దీంతో వీరిఆసక్తికిరుఝ అనుగుణంగా పలువురు వ్యాపారులు వేడుకలకు అవసరమైన వస్తువులను విక్రయించేందుకు గానూ ప్రత్యేకంగా దుకాణాలను ఏర్పాటుచేసుకుంటున్నారు. నూతన సంవత్సర ఆగమనాన్ని పురస్కరించుకుని అర్ధరాత్రి 12 గంటలకు కేకులు కోయడం సర్వసాధారణం. దీంతో ఈకేకులను విక్రయించేందుకు గానూ జోగిపేట పట్టణంలో దాదాపుగా పదుల సంఖ్యలో తాతత్కాలిక దుకాణాలు ఏర్పాఝట టుఝ ఝక ఆఝవడం గమనార్హం. ఇప్పటికే ఉన్న బేకరీలకు తోడు జాతాయ రహదారిపై పలుచోట్ల టెంట్లు వేసి మరీ పలువురు వ్యాపారులు కేకుల అమ్మకాలు సాగిస్తున్నారు. ప్రజల తాహతుకు అనుగుణంగా కిలో కేకును రూ. 200 నుంచి 500 వరకు అమ్ముతున్నారు. సాయంత్రం అయ్యే కొద్దీ కేకుల ధరలకు రెక్కలు వచ్చాయి. దీంతో ఔత్సాహికులు తప్పనిసరి పరిస్థితుల్లో ధర ఎక్కువైనా కొంటున్నారు. కేకులకు తోడు సోమవారం ఉదయం వాకిట్లో ముగ్గులు వేసేందుకు గానూ రంగుల పాకెట్లను వ్యాపారులు అమ్ముతుండడం గమనార్హం.



సంగారెడ్డిలోని ఓ బేకరిలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నెలకొన్న సందడి

మైనార్టీల సంక్షేమానికి చర్యలు శూన్యం

- పటాన్‌చెరు జడ్పీటీసీ గడీల శ్రీకాంత్‌గౌడ్



దర్గా ఉర్సు ర్యాలీలో పాల్గొన్న శ్రీకాంత్‌గౌడ్

పటాన్‌చెరు, డిసెంబర్ 31: మైనార్టీల సంక్షేమం కోసం టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసింది శూన్యమని పటాన్‌చెరు జడ్పీటీసీ గడీల శ్రీకాంత్‌గౌడ్ విమర్శించారు. ఆదివారం మండలంలోని ఇస్నాపూర్‌లో నిర్వహించిన మైనార్టీల దర్గా ర్యాలీకి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకోలేదన్నారు. 12 శాతం రిజర్వేషన్ అమలుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఆర్డినెన్స్ తెస్తామని చెప్పిన మాటలు మరచి పోయారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం మైనార్టీల ఓట్లతో గెలుపొందిన కేసీఆర్‌కు తిరిగి వారిని ఓటు అడిగే హక్కు లేదన్నారు. గత ప్రభుత్వాల హయాంలో పెద్దఎత్తున వక్ఫ్ బోర్డ్ భూములు కబ్జాలకు గురైన ఆస్తులను కాపాడటంలో ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ప్రశ్నించారు. రెవెన్యూ రికార్డుల సర్వేలో వక్ఫ్ ఆస్తుల జాబితాను ఎందుకు ప్రకటించడం లేదని ప్రశ్నించారు. పండగలకు నాసిరకం దుస్తులను పంపిణీ చేసి మైనార్టీలను బుజ్జగించే ప్రయత్నం చేయడం దారుణమన్నారు.

అనాథ పిల్లలకు కంప్యూటర్ బహూకరణ

పటాన్‌చెరు, డిసెంబరు 31: మండలంలోని చిట్కుల్ గ్రామంలోని వడ్డెకకాలనీ మిషనరీ వెంచర్స్ చర్చి అనాథ పిల్లలకు జడ్పీటీసీ శ్రీకాంత్‌గౌడ్ ఆదివారం కంప్యూటర్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాథ పిల్లలను అక్కున చేర్చుకుని వారికి భరోసా కల్పించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. జీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా పిల్లలను అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

దేశమంతా చూసేలా

మంత్రి హరీశ్‌రావు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సిద్దిపేట, డిసెంబరు 31: దేశంలో ఎక్కడా లేని విధంగా అర్హులైన పేదలకు 2వేల డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మిస్తున్న ఘనత సిద్దిపేటకే దక్కుతుందని రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. రానున్న మార్చి, ఏప్రిల్ నెలల్లో వీటిని అందజేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని వివరించారు.పట్టణంలోని కోర్టు చౌరస్తాలో నిర్మించిన క్లాక్‌టవర్‌ను ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమావేశంలో మాట్లాడారు. క్లాక్‌టవర్ రూపంలో సిద్దిపేటలో మరో కళాత్మకమైన నిర్మాణాన్ని ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. పర్యాటకులకు ఇకపై క్లాక్‌టవర్ కూడా కనువిందు చేయనున్నదని తెలిపారు.

సంగారెడ్డి
• పటాన్‌చెరు • అమీన్‌పూర్ • రామచంద్రాపురం • జిన్నారం
• గుమ్మడిదల • అందోలు • పుల్‌కల్ • వట్‌పల్లి • మునిపల్లి • హత్నూర



జోగిపేట అంగట్లో
విక్రయిస్తున్న ఉల్లి నారు

అంగట్లో ఉల్లినారు

జోగిపేటరూరల్, డిసెంబర్ 31: సాధారణంగా ఉల్లినారును బజార్లో విక్రయించడం, కొనుగోలు చేయడం మనమెవరమూ చూడలేదు. కానీ జోగిపేటలో మాత్రం ఆదివారం అంగట్లో ఉల్లినారు దర్శనమిచ్చింది. జిల్లాలోని నారాయణఖేడ్, మనూర్, నాగల్‌గిద్ద తదితర మండలాలకు చెందిన పలువురు రైతులు తాము పండించిన ఉల్లినారును జోగిపేటలో విక్రయించారు. ఆదివారం జోగిపేటలో సంత కావడంతో, కూరగాయలు, నిత్యావసర వస్తువుల కొనుగోలు కోసం పరిసర మండలాలకు చెందిన వందలాది మంది రైతులు వస్తు ఉంటారు. ఈంతో తమ ఉల్లినారును సునాయాసంగా విక్రయించుకోవచ్చనే తలంపుతో నారాయణఖేడ్ ప్రాంత రైతులు ఇక్కడికి వచ్చారు. అర ఎకరంలో నాటే ఉల్లినారును సుమారుగా రూ.300కు వారు విక్రయించడం గమనార్హం.

జైగౌడ్ సంఘం జిల్లా అధికార ప్రతినిధిగా చంద్రయ్య



నియామక పత్రాన్ని అందుకుంటున్న
కలాలి చంద్రయ్యగౌడ్

పుల్‌కల్, డిసెంబరు 31: జైగౌడ్ సంఘం జిల్లా అధికార ప్రతినిధిగా మండలంలోని ముద్దాయిపేట గ్రామానికి చెందిన కలాలి చంద్రయ్యగౌడ్ నియామకమయ్యారు. ఈ మేరకు ఆదివారం ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెంది శ్రీనివాస్‌గౌడ్ నియామకపు పత్రాన్ని అందజేశారు. గౌడల అభ్యున్నతి ఆహోర్నిశలు పాటు పడుతానని జిల్లా అధికార ప్రతినిధిగా నియమితులైన చంద్రయ్యగౌడ్ తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ధన్‌రాజ్‌గౌడ్, నాయకులు జి.శంకర్‌గౌడ్, క్రిష్ణాగౌడ్, ఎం.శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

బొల్లారంలో అనాథ పిల్లలకు దుస్తుల పంపిణీ

జిన్నారం, డిసెంబరు 31: మండలంలోని బొల్లారంలో అనాథ పిల్లలకు సైన్యం ఫౌండేషన్ సభ్యులు దుస్తులు అందజేసారు. ఆదివారం ఫౌండేషన్ అధ్యక్షులు వేణుపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న 13 మంది అనాథ పిల్లల కోసం దుస్తులను సేకరించి అందజేశారు. ప్రతివారం తమ సంస్థ చేపట్టే సామాజిక కార్యక్రమంలో బాగంగా ఈ కార్యక్రమం నిర్వహించామని వేణుపాల్‌రెడ్డి తెలిపారు.

అభివృద్ధి విషయంలో వెనుకడుగేయం

- నియోజకవర్గంలో 22 నూతన పంచాయతీ భవనాల నిర్మాణం
- అవసరమైతే భవనాల నిర్మాణాలకు స్థలాన్ని కొనుగోలు చేస్తాం
- ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి

రామచంద్రాపురం, డిసెంబర్ 31: అభివృద్ధి పనుల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తి లేదని ఎమ్మెల్సీ వి.భూపాల్ రెడ్డి, ఎమ్మెల్యే జి.మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఈదులనాగులపల్లి గ్రామంలో రూ.1.11కోట్లతో ఏర్పాటు చేసిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గంలో ప్రజలకిచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని 22 గ్రామ పంచాయతీల భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. పంచాయతీ భవన నిర్మాణాలకు స్థలం లేకపోతే ఇతరుల నుంచి కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. అన్ని కుల సంఘాలకు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఈదులనాగులపల్లిలో బ్యాంకు భవన నిర్మాణం కోసం మార్చి బడ్జెట్‌లో రూ.20లక్షలు సమకూరుస్తామన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన మౌళిక వసతులు కల్పిస్తుందన్నారు. అన్ని కులాల వారి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముక్కెరలక్ష్మమ్మ, ఎంపీపీ యాదగిరియాదవ్, జడ్పీటీసీ రాములు గౌడ్, ఎంపీపీ ఉపాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ బుచ్చయ్య, ఉపసర్పంచ్ కె.విఠల్, వార్డు సభ్యులు శంకర్‌చారి, సుజాత, కమలమ్మ, ఆంజనేయులు, అనితాఅశోక్, ఖదీర్, సాలమ్మ, పార్వతమ్మ, పద్మారావు, నాయకులు లింగమయ్య, అశోక్, శ్రీహరి, భానూరి మల్లారెడ్డి, రమేష్ ముదిరాజ్, ఎంపీడీవో సుధీర్ కుమార్, ఏఈ బషీరొద్దీన్, కార్యదర్శి మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనికి శంకుస్థాపన చేస్తున్న
ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఇతర ప్రజాప్రతినిధులు

ఉద్రిక్తతకు దారి తీసిన శిలాఫలకాల తొలగింపు

- ఈదులనాగులపల్లిలో భారీగా పోలీసులు మోహరింపు
- ఏఈ తీరుపై మండిపడ్డ మాజీ సర్పంచ్ మల్లేశంగౌడ్
- తొలగించినవి ఏర్పాటు చేశాకే ప్రారంభోత్సవాలు

రామచంద్రాపురం, డిసెంబర్ 31: ఈదులనాగులపల్లి గ్రామంలో పంచాయతీ భవనానికి ఏర్పాటు చేసిన శిలాఫలకాలను తొలగించడం ఉద్రిక్తతకు దారి తీసింది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో అల్లర్లు జరుగుతాయని ముందుగా గుర్తించిన బీడీఎల్ సీఐ వేణుగోపాల్‌రెడ్డి, ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ నాయుడు సుమారు 40 మంది పోలీసు సిబ్బందితో ఆదివారం గ్రామంలో మోహరించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గ్రామంలో రూ.55లక్షలతో పాత పంచాయతీ భవనానికి మరమ్మతులు చేస్తూ... అదనంగా నూతన గదులను నిర్మించారు. ఈ క్రమంలో ఇంజనీరింగ్ అధికారులు పాత భవనంపై ఉన్న శిలాఫలకాలను తొలగించి పక్కన పెట్టారు. సమైక్య రాష్ట్రంలో అప్పటి మంత్రి జేసీ దివాకర్‌రెడ్డి గ్రామంలో సుమారు కోటి రూపాయల పై చిలుకు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకలను అధికారులు అప్పట్లో పంచాయతీ భవనానికి వరుస క్రమంలో అమర్చారు. తొలగించిన శిలాఫలకలను తిరిగి పంచాయతీ భవనానికి అమర్చాలని మాజీ సర్పంచ్ బి.మల్లేశంగౌడ్ ఏఈ బషీర్‌ను కోరారు. ఈ విషయాన్ని స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారులకు తెలిపారు. శిలాఫలకాలను తిరిగి ఏర్పాటు చేస్తామని మాజీ సర్పంచ్‌కు హామీనిచ్చిన ఏఈ ఆదివారం వరకు ఏర్పాటు చేయలేదు. శిలాఫలకాన్ని తిరిగి ఏర్పాటు చేయాలన్న డిమాండ్ తో గ్రామంలో నూతన పంచాయతీ భవన ప్రారంభోత్సవంతో పాటు ఇతర అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి వస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను అడ్డుకోవాలని మాజీ సర్పంచ్ మల్లేశంగౌడ్ తన వర్గీయులతో ఆదివారం ఉదయం పంచాయతీ గేట్ వద్ద గుమిగూడారు. విషయాన్ని తెలుసుకున్న పోలీసులు పెద్దఎత్తున గ్రామంలో మోహరించారు. ఉన్నతాధికారులు విషయాన్ని తెలుసుకుని హుటాహుటిన పాత శిలాఫలకాన్ని, నూతన శిలాఫలకం పక్కన ఏర్పాటు చేశారు. శిలాఫలకం అమర్చిన తరువాత సర్పంచ్, అతని వర్గీయులు అక్కడి నుంచి నిష్క్రమించారు.



పంచాయతీ భవనం వద్ద మోహరించిన పోలీసులతో
మాట్లాడుతున్న మాజీ సర్పంచ్, గ్రామస్థులు



బాధితులకు దుస్తులను పంపిణీ చేస్తున్న
సీడీసీ డైరెక్టర్ జైపాల్‌నాయక్

చక్రియాల అగ్నిప్రమాద బాధితులకు దుస్తుల పంపిణీ

పుల్‌కల్, డిసెంబరు 31: అగ్నిప్రమాద బాధితులకు ఆదివారం బట్టలు పంపిణీ చేశారు. మండలంలోని చక్రియాల గ్రామానికి కౌడిపల్లి మండలం భుజరంపేట ఎర్రమట్టి తండాకు చెందిన గిరిజన కుటుంబాలు చక్రియాల్‌లో చెరుకు నరకడానికి వలసవచ్చారు. గ్రామశివారులో తాత్కాలికంగా పూరిగుడిసెలు ఏర్పాటు చేసుకున్నారు. అయితే, ఈనెల 27వ తేదీన కూలీ పనులకు వెళ్లిన అనంతరం గుడిసెలు అగ్నిప్రమాదంలో కాలిబూడిదైన విషయం తెలిసిందే. గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, సీడీసీ డైరెక్టర్ జైపాల్‌నాయక్ శనివారం బాధితులను పరామర్శించారు. మహిళలకు చీరలు, చిన్నారులకు రెండు జతల బట్టలను, ఒక్కో కుటుంబానికి 20కిలోల చొప్పున బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజేందర్‌నాయక్, పూల్‌సింగ్‌నాయక్, నాయకులు ప్రకాశ్‌రాథోడ్, అశోక్‌రాథోడ్, వినోద్, కుమార్‌నాయక్, అనిల్‌కుమార్, శివాజీనాయక్ తదితరులునారు.

రాజకీయ శిక్షణ తరగతుల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

పుల్‌కల్, డిసెంబరు 31 : నాగార్జునసాగర్‌లో ఈనెల 3, 4వ తేదీల్లో జరుగనున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాజకీయ శిక్షణ తరగతుల వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. మండల కేంద్రమైన పుల్కల్‌లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముక్కగల్ల విష్ణు ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. మాదిగ ఉపకులాలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు వక్తలుగా హాజరవుతున్నారని విష్ణు తెలిపారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులకు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లె కిష్టయ్య, ఆరెగల్ల నర్సింలు, కోడూరి రాములు తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలకు ఏర్పాట్లు

హత్నూర, డిసెంబరు 31: 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలకడానికి పిల్లల నుంచి పెద్దల వరకు వీడ్కోలు సంబరాలు జరుపుకోవడానికి ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ముఖ్యంగా అర్ధరాత్రి సమయంలో కేకులను కట్ చేయాడానికి ముందస్తుగా దౌల్తాబాద్‌లోని పలు బేకరీల వద్ద జనం బారులు తీరారు. కొనుగోలుదారులను ఆకట్టుకునే విధంగా వ్యాపారస్థులు కేక్‌లను తయారు చేశారు. 2018 సంవత్సరానికి ఉత్సాహంగా స్వాగతం పలికే ఏర్పాట్లలో మండల ప్రజలు నిమగ్నమయ్యారు.

నూతన సంవత్సరానికి ఘన స్వాగతం

జిన్నారం, డిసెంబరు 31: మండల వ్యాప్తంగా కొత్త సంవత్సర స్వాగత వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం బొల్లారం పాఠశాలలో విద్యార్థులు నూతన సంవత్సర అంకెల రూపంలో కూర్చుని స్వాగతం పలికారు.



బొల్లారం పాఠశాలలో 2018 అకారంలో కూర్చోని
న్యూ ఇయర్‌కు స్వాగతం పలుకుతున్న విద్యార్థులు

సంగారెడ్డిలో న్యూ ఇయర్ సందడి

సంగారెడ్డి అర్బన్, డిసెంబరు 31 : జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో నూతన సంవత్సరం పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం సందడి వాతావరణం నెలకొన్నది. పట్టణంలోని పలు మిఠాయి దుకాణాలు, హోటళ్లు, బిర్యానీ సెంటర్లు, చికెన్ సెంటర్లు, బేకరీలతో పాటు మద్యం దుకాణాలు జనాలతో కిక్కిరిసిపోయాయి. 2017 సంవత్సరం ముగుస్తున్న తరుణంలో 2017కు వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం చెప్పేందుకు యువత, ప్రజలు తమ బంధుమిత్రులతో విందు ఏర్పాట్లు చేసుకున్నారు. ఆదివారం సాయంత్రం సంగారెడ్డి పట్టణంలో ఎక్కడా చూసినా జనం తాకిడి కనిపించింది. ఇందుకోసం బేకరీ యాజమానులు ఆఫర్‌లను కూడా ప్రకటించి కేకులను తక్కువ ధరకే విక్రయించారు. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని దుకాణాల్లో పూల బోకేలను తయారు చేసి విక్రయానికి సిద్ధంగా ఉంచారు. ప్రత్యేకంగా రోడ్లపై షామియానాలు ఏర్పాటు చేసి కేకులు, బోకేలను పెద్ద సంఖ్యలో విక్రయించారు. పట్టణంలో ఎక్కడ చూసిన వ్యాపార సముదాయాల వద్ద సందడి వాతావరణం నెలకొన్నది. మహిళలు ముగ్గులు వేసుకోవడానికి పట్టణంలోని రహదారి పొడవున రంగురంగుల కలర్లు విక్రయానికి ఉంచారు. నూతన సంవత్సర వేడుకలను పట్టణంలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని పోలీసులు సూచించారు.

'పయనీర్స్'లో నూతన సంవత్సర వేడుకలు

పట్టణంలోని పయనీర్స్ పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ రాజారావు, ప్రిన్సిపాల్ రవికాంత్‌లు విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



సంగారెడ్డిలో అమ్మకానికి సిద్ధంగా ఉంచిన పూల బోకేలు



అయ్యప్పస్వామికి పూజలు చేస్తున్న జగ్గారెడ్డి

అయ్యప్ప పడిపూజలో జగ్గారెడ్డి

– కొడుకు భరత్‌సాయిరెడ్డితో కలిసి పూజ చేసిన మాజీ ఎమ్మెల్యే

సంగారెడ్డి అర్బన్, డిసెంబరు 31 : సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే టి.జగ్గారెడ్డి ఆదివారం తననివాసం ఆవరణలో అయ్యప్పస్వామి పడిపూజను వైభవంగా నిర్వహించారు. తొలుత తన ఇంట్లో శ్రీసత్యనారాయణస్వామి వ్రతం చేసిన అనంతరం జగ్గారెడ్డి అయ్యప్పస్వామి విగ్రహాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపం వద్దకు ఉరేగింపుగా తీసుకవచ్చారు. కుమారుడు భరత్‌సాయిరెడ్డితో కలిసి జగ్గారెడ్డి ఏర్పాటు చేసిన అయ్యప్ప పడిపూజకు భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. అయ్యప్ప నామస్మరణతో, భజనలతో జగ్గారెడ్డి నివాసమైన రామ్‌నగర్ ప్రాంతం మార్మోగింది. దశాబ్దకాలంగా ప్రతి సంవత్సరం చివరి రోజైన డిసెంబరు 31న అయ్యప్పస్వామి పడిపూజను జగ్గారెడ్డి నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రంలో జగ్గారెడ్డి సతీమణి నిర్మలా జగ్గారెడ్డి, కూతురు జయమ్మ(కూచి) పాల్గొన్నారు.

హిందూవాహిని కార్యవర్గం ఎన్నిక

సంగారెడ్డి అర్బన్, డిసెంబరు 31: హిందూవాహిని సంగారెడ్డి పట్టణ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ల సమరసింహారెడ్డి ఆధ్వర్యంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పట్టణాధ్యక్షుడిగా బసవేశ్వర్‌నగర్‌కు చెందిన ఎం.అశ్వంత్, ప్రధాన కార్యదర్శులుగా అశోక్ యాదవ్, దుర్గాభవానీ ప్రసాద్, కోశాధికారిగా తరుణ్ అగర్వాల్, ఉపాధ్యక్షులుగా మల్లేశ్, సి.హెచ్.శ్రీకాంత్, కిషోర్, మహేష్, కార్యదర్శులుగా హరిశ్వర్, కార్తీక్‌రెడ్డి, నితీష్, లవన్ కుమార్ తదితరులనుఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రమోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బుడగజంగం నూతన కమిటీ ఎన్నిక

సదాశివపేట రూరల్, డిసెంబరు 31 : సదాశివపేట పట్టణంలోని రవీంద్రనగర్ కాలనీలో ఆదివారం బేడ బుడగ జంగం నూతన మండల కమిటీని జిల్లా అధ్యక్షుడు కళ్లెం రవీందర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హాజరై మాట్లాడారు. అధ్యక్షుడిగా చిత్తరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కడమంచి రాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కమిషనర్ సేవలు అభినందనీయం

సంగారెడ్డి అర్బన్, డిసెంబరు 31 : సంగారెడ్డి పట్టణాభివృద్ధికి మున్సిపల్ కమిషనర్ కె.కుమారస్వామి చేసిన సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే చింతాప్రభాకర్ కొనియాడారు. సంగారెడ్డిలోని మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం మున్సిపల్ కమిషనర్ పదవి విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే చింతాప్రభాకర్ మాట్లాడుతూ అతి తక్కువ సమయంలోనే కమిషనర్ కుమారస్వామి అందరి మన్నలు, మెప్పు పొంది అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. కమిషనర్ కుమారస్వామిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు. రాబోయే రోజుల్లో సంగారెడ్డి మున్సిపాలిటీ అమృత్ పథకంలో చేరబోతుందని తెలిపారు. జాయింట్ కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టి రాష్ట్రంలో ఉత్తమ మున్సిపల్ అవార్డు కూడా తీసుకురాగలిగామన్నారు. మున్సిపల్ చైర్పర్సన్ బొంగుల విజయలక్ష్మి మాట్లాడుతూ కమిషనర్ కుమారస్వామి పదవి విరమణ బాధాకరమన్నారు. పదవి విరమణ పొందిన మున్సిపల్ కమిషనర్ కె.కుమారస్వామి మాట్లాడుతూ అందరి సహకారంతో సక్రమంగా విధులు నిర్వహించానన్నారు. ఉన్నతాధికారుల సూచనలు పాటిస్తూ వచ్చానని తెలిపారు. అంతకుముందు మున్సిపల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాబేర్‌అలీ, కార్యదర్శి ప్రభాకర్, మున్సిపల్ వైస్ చైర్మన్ గోవర్ధన్‌నాయక్, కౌన్సిలర్లు బీరంమల్లేషం, ఉదయశ్రీ, ప్రదీప్, మెప్మాపీడీ అంబాదాస్, భువనగిరి వార్డు మెంబర్లు, పలువురు మున్సిపల్ కమిషనర్లు, సిబ్బంది మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీపీవో లక్ష్మీనారాయణ, డీఈ హన్మంత్‌నాయక్, ఆర్ఐ.వెంకట్‌రావు, కౌన్సిలర్లు ఆరీఫ్, యాకూబ్‌ఆలీ, అబుబాకర్, కసిని రాజు, మురళి, ఉదయ్‌కిరణ్, నాయికోటి రమేశ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కమిషనర్ కుమారస్వామిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే చింతాప్రభాకర్, జేసీ వాసం వెంకటేశ్వర్లు

టీఆర్ఎస్‌లో భారీ చేరికలు

కొండాపూర్, డిసెంబరు 31 : మండలంలోని అనంగసాగర్, తొగర్‌పల్లి గ్రామాలకు చెందిన పలువురు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆయన నివాసంలో పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో అనంతసాగర్ మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, సబుద్ది, అడివయ్య, దామోదర్, మునీరొద్దిన్‌లతో పాటు 150 మంది, తొగర్‌పల్లి గ్రామానికి చెందిన మరో 50 మంది టీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, ఎంపీపీ విఠల్, మాజీ ఎంపీపీ దేశ్‌పాండే, జడ్పీకోఅప్షన్ సభ్యుడు అమీరుద్దిన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి'

సంగారెడ్డి రూరల్, డిసెంబరు 31: దేశవ్యాప్తంగా ప్రభుత్వ పథకాల్లో స్కీం వర్కర్లుగా పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జీ. సాయిలు డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని కేకే భవన్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్కీం వర్కర్లు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ, మధ్యాహ్న భోజన కార్మికులు, ఏఎన్ఎం, వీఏవోలు, సర్వశిక్ష అభియాన్ వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు రూ.18వేలు అందించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. 45వ ఇండియన్ ఫీచర్ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈనెల 5వ తేదిన సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో నిర్వహిస్తున్న జిల్లా సదస్సును జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో వివిధ రంగాల స్కీం వర్కర్లు సాగర్, విజయ, లక్ష్మి, యమున, సంగయ్య, రవి, యాదయ్య, ప్రభాకర్, నరేందర్, బాలయ్య, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



సంగారెడ్డిలోని కేకే భవన్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిలు

'నిధులున్నా అభివృద్ధి శూన్యం'

సంగారెడ్డి రూరల్, డిసెంబరు 31 : నిధులున్నా పట్టణంలో అభివృద్ధి చేయకుండా పాలకులు నిర్లక్ష్యంగా వహిస్తున్నారని టీమాస్ ఫోరం పట్టణ చైర్మన్ మల్లయ్య విమర్శించారు. సంగారెడ్డిలోని సుందరయ్యభవన్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో మౌళిక వసతులు కల్పించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఈనెల 2వతేది నుంచి టీమాస్ అధ్వర్యంలో 30 రోజుల పాటు పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు యాత్ర కొనసాగిస్తామని వెల్లడించారు. ఈసమావేశంలో టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యురాలు మల్లేశ్వరి, పట్టణ కన్వీనర్ మహబూబ్‌ఖాన్, నాయకులు హన్మంతు, శ్రీనివాస్, వీరయ్య తదితరులున్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

సంగారెడ్డి రూరల్, డిసెంబరు 31: సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఈనెల 3న జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసమావేశంలో సంఘం నాయకులు శ్రీనివాస్‌రావు, కాశీనాథ్, యేశప్, సాయితేజ, నరేష్, అశోక్, వీరారెడ్డి, జ్ఞానమంజరి తదితరులున్నారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ పోరు

సంగారెడ్డి రూరల్,డిసెంబరు 31: విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందని ఆసంఘం జిల్లా కార్యదర్శి రమేష్ అన్నారు. ఎస్ఎఫ్ఐ 48వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మండలం చింతల్‌పల్లిలోని సమీకృత వసతి గృహంలో ఆదివారం ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను తెలుసుకుని వారి సమస్యలను పరిష్కరించేందుకు ఎస్ఎఫ్ఐ నిరంతరం కృషి చేస్తుందన్నారు.

'డీసీసీబీ చైర్మన్‌ను అరెస్టు చేయాలి'

సంగారెడ్డి రూరల్, డిసెంబర్ 31: దళిత కుటుంబంపై దాడి చేసిన డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవందర్‌రెడ్డిని అరెస్టు చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కుల వివక్ష పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లాప్రధాన కార్యదర్శి మాణిక్యం డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని సుందరయ్య భవన్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి ఆయన అనుచరులు సిద్దిపేట జిల్లా కొండాపాక మండలం వెలికట్ట గ్రామంలో దళిత కుటుంబంపై అకారణంగా దాడి చేయడం సిగ్గు చేటన్నారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ నాయకులు శివకుమార్, మహేష్, దత్తు తదితరులు పాల్గొన్నారు.



సంగారెడ్డిలోని సుందరయ్యభవన్‌లో మాట్లాడుతున్న మాణిక్యం

మురుగు నీరు నిలవకుండా చూడాలి

▸▸ బీజేపీ నియోజవర్గ కన్వీనర్ సాయిరాం

నారాయణఖేడ్, డిసెంబరు 31 : నారాయణఖేడ్ పట్టణంలోని దత్తాత్రేయ కాలనీలో ఇళ్ల మధ్యలో మురుగు నీరు నిలవకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని బీజేపీ నియోజవర్గ కన్వీనర్ సాయిరాం అన్నారు. ఆదివారం ఆయన దత్తాత్రేయ కాలనీ వాసులతో కలిసి మాట్లాడుతూ మురుగునీరు నిలవడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అధికారులు స్పందించి వెంటనే పరిశుభ్రత చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట కాలనీవాసులు కిషన్, రమేష్, బాలక్రిష్ణ, యాదుల్, పుండ్లిక్‌రావు, ఈశ్వర్‌గౌడ్, బీజేపీ, బీజేవైఎం నాయకులు సంజీవరెడ్డి, మహేశ్, రామక్రిష్ణ, రాజేందర్ ఉన్నారు.

ప్రభుత్వ పథకాలపై క్యాలెండర్ విడుదల



బాచేపల్లిలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న టీఆర్‌ఎస్ నాయకులు

కల్హేర్, డిసెంబరు 31: తెలంగాణ ఏర్పడి టీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ప్రభుత్వం మంజూరు చేసిన అన్ని పథకాలతో రూపొందించిన క్యాలెండర్‌ను ఆదివారం మండల పరిధిలోని బాచేపల్లిలో టీఆర్ఎస్ నాయకులు విడుదల చేశారు. జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్ రూపొందించిన ఈ క్యాలెండర్ ఎంతో ఉపయుక్తంగా ఉందని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలను ఈ నూతన సంవత్సర క్యాలెండర్‌లో పొందుపరుచడం జరిగిందని టీఆర్ఎస్ జిల్లా నాయకుడు, కల్హేర్ జడ్పీటీసీ భర్త అయిన గుండు మోహన్ అన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు అంజిరెడ్డి, సంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

వల్లూరులో పశువైద్య శిబిరానికి అనూహ్య స్పందన

మనూరు/నాగల్‌గిద్ద, డిసెంబరు 31 : మండల పరిధిలోని వల్లూరులో ఆదివారం పశు వైద్యశిబిరం నిర్వహించారు. గ్రామంలో వింత వ్యాధులు సోకి మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయని సర్పంచ్ పండరి పశువైద్య అధికారులకు సమాచారం ఇవ్వడంతో పశువైద్య అధికారి వీరేశం స్పందించి గ్రామంలో పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామంలో అన్ని పశువులకు గాలికుంటూ వ్యాధి నివారణ మందులు వేశారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మిగణపతి, పీఏసీఎస్ చైర్మన్ మాణిక్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

అధ్వానంగా శెల్గిర రహదారి

▸▸ అధికారుల పర్యవేక్షణ లోపమే కారణమంటున్న గ్రామస్థులు

▸▸ ఇబ్బందులు పడుతున్న గ్రామస్థులు

▸▸ అధికారులు, పాలకులు స్పందించాలని వేడుకోలు

మనూరు, డిసెంబరు 31: గ్రామీణ ప్రాంతాల రహదారుల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్షలు, కోట్ల రూపాయలను మంజూరు చేస్తున్నాయి. కానీ అవి మారుమూల ప్రాంతాల దరి చేరడం లేదు. దీనికి నిదర్శనమే మనూరు మండలంలోని గ్రామాల రహదారులు. మండలంలో రహదారులు అధ్వానంగా మారడంతో సరియైన రవాణా సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మనూరు మండలం శెల్గిరా గ్రామానికి రహదారి అధ్వానంగా మారింది. రోడ్డుపై కంకర తేలి, గుంతలు ఏర్పడటంతో వాహనాలు నడపడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు సంవత్సరాల క్రితం బీటీ రోడ్డు వేస్తున్నారని గ్రామస్థులు ఎంతో సంబురపడ్డారు. కానీ పనులు నాసిరకంగా చేశారు. సంబంధిత అధికారులు పర్యవేక్షించకపోవడం వల్ల రోడ్డు నిర్మించిన మూనాళ్లకే అధ్వానంగా మారింది. దీంతో గ్రామస్థులు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైన అధికారులు, పాలకులు స్పందించి తమ గ్రామానికి రోడ్డు వేసి రవాణా సౌకర్యం కలిపించాలని శెల్గిరా గ్రామస్థులు కోరుతున్నారు.



కంకర తేలి అధ్వానంగా మారిన శెల్గిర రహదారి

మరమ్మతు చేయండి సారూ



శెల్గిరా గ్రామానికి రోడ్డు అధ్వానంగా ఉంది. దీంతో గ్రామానికి ఎలాంటి ప్రైవేటు వాహనాలు రావడం లేదు. రాక పోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. కావున జిల్లా అధికారులు స్పందించి గ్రామానికి వెంటనే బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలి.

– వెంకట్‌రెడ్డి, శెల్గిరా

2017 సంవత్సరానికి ఘనంగా వీడ్కోలు

▸▸ నూతన సంవత్సర వేడుకలకు సన్నద్ధం

నారాయణఖేడ్, డిసెంబరు 31: సంవత్సర కాలంలో నిత్య జీవితంలో జరిగిన మంచి చెడు ఘటనలు స్మరించుకుంటూ నూతన సంవత్సరంలో మంచి జరగాలని కోరుకుంటూ నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలు ఆనందోత్సహాల మధ్య పాత సంవత్సరానికి వీడ్కోలు చెప్పారు. నూతన సంవత్సర వేడుకలకు సన్నద్ధమయ్యారు. ఈ సందర్భంగా హోటళ్లు, బేకరీలు, దుకాణాలు కిటకిటలాడాయి. మాంసం, చికెన్, చేపల విక్రయాల దుకాణాల వద్ద కూడా విపరీతమైన రద్దీ ఏర్పడింది. నూతన సంవత్సరం సందర్భంగా వేసే ముగ్గుల కోసం అవసరమైన రంగులను దుకాణాలలో అందుబాటులో ఉంచారు.



నారాయణఖేడ్‌లో ఒ బేకరీ వద్ద బారులు తీరిన జనం



నారాయణఖేడ్ పట్టణంలోని ఏఎస్ నగర్‌లో డంపు యార్డును తలపించే విధంగా చెత్తా చెదారం ఉన్న దృశ్యం

డంపు యార్డును తలపిస్తున్న కాలనీ

నారాయణఖేడ్, డిసెంబరు 31: ప్రభుత్వం ఒక వైపు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నప్పటికీ నారాయణఖేడ్ పట్టణంలో మాత్రం పరిశుభ్రత చర్యలు సక్రమంగా లేకపోవడంతో కాలనీలు డంపు యార్డుగా తలపిస్తున్నాయని పలువురు పేర్కొన్నారు. పట్టణంలోని ఏఎస్ నగర్‌లో క్రిష్ణమాచారి ఇంటి సమీపంలో డంపు యార్డును తలపించే విధంగా చెత్త పేరుకు పోవడంతో కంపు కొడుతుందన్నారు. దీంతో ఆ ప్రాంతంలో ఉండలేక పోతున్నామని అందువల్ల అధికారులు స్పందించి పరిశుభ్రత చర్యలు చేపట్టాలని కాలనీ వాసులు కోరారు.

డంపుయార్డుకు స్థలం చదును

నారాయణఖేడ్, డిసెంబరు 31: నారాయణఖేడ్ పట్టణ శివార్లలో డంపు యార్డు కోసం రెవెన్యు అధికారులు స్థలాన్ని కేటాయించడంతో ఆదివారం ఆ స్థలంలో గ్రామ పంచాయతీ అధికారులు చదును చేయించారు. ఇదివరకు నారాయణఖేడ్ గ్రామ పంచాయతీకి డంపు యార్డు లేదు. దీంతో వివిధ ప్రాంతాలలో చెత్తను డంపు చేస్తుండడంతో స్థానికులు ఇబ్బందులకు గురి అవుతుండడంతో ఇటీవల జూకల్ శివారులో స్థలాన్ని కేటాయించారు. దీంతో ఆదివారం ఇన్‌చార్జి సర్పంచ్ నజీబ్, ఈవో వాసంతిల పర్యవేక్షణలో డంపు యార్డుకు స్థలాన్ని చదును చేయించారు.

ఒకే గుత్తికి ఐదు క్యాబేజీలు

నారాయణఖేడ్, డిసెంబరు 31: క్యాబేజీ సాధారణంగా ఒక్కక్కటిగానే కాస్తుంది. అయినప్పటికీ విచిత్రంగా ఒకే గుత్తిలో ఐదు క్యాబేజీలు కాశాయి. నారాయణఖేడ్ పట్టణానికి చెందిన కూరగాయల వ్యాపారి మోసిన్ విక్రయించడం కోసం క్యాబేజీలను కొనుగోలు చేసుకొని తీసుకు వచ్చి విక్రయించేందుకు యత్నిస్తుండగా ఒకే గుత్తిలో ఐదు క్యాబేజీలు ఉండడంతో వాటిని పలువురికి చూపించేందుకు తన దుకాణంలో ఉంచాడు. దీంతో ఒకే గుత్తిలో ఐదు క్యాబేజీలు ఉండడాన్ని పలువురు ఆసక్తిగా చూస్తున్నారు.



ఒకే గుత్తిలో ఐదు క్యాబేజీలు ఉన్న దృశ్యం

నేడు నారాయణఖేడ్‌లో అయ్యప్ప మహా పడిపూజ

నారాయణఖేడ్, డిసెంబరు 31: నారాయణఖేడ్ పట్టణ శివార్లలోని జగన్నాత్‌పూర్ సమీపంలో గల అశోక్ షెట్కార్ ఫాంహౌస్‌లో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమాన్ని జనవరి 1న నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రతినిధులు తెలిపారు. పడిపూజలో అయ్యప్ప దీక్షాధరులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. అనంతరం నారాయణఖేడ్ మండలం నిజాంపేటలో 50 డబుల్‌బెడ్‌రూం గృహాల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయనున్నారని క్యాంపు కార్యాలయం ప్రతినిధులు తెలిపారు.

కొనసాగుతున్న రహదారి పనులు

నారాయణఖేడ్, డిసెంబరు 31: పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన రైతుబజారుకు బస్టాండు నుంచి నూతనంగా రహదారి ఏర్పాటు చేసే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇటీవల ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి స్థానిక ఆర్టీసీ బస్టాండును సందర్శించినపుడు ప్రజల వినతి మేరకు ఆయన వెంటనే రోడ్డు వేయించాలని ఇన్‌చార్జి సర్పంచ్ నజీబ్‌ను ఆదేశించారు. దీంతో రోడ్డు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. కాగా బస్టాండును పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావడంతో పాటు రహదారులపై ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఉండడం కోసం 1వ తేదీ నుంచి మంగల్‌పేట్ బస్టాండు నుంచే బస్సుల రాకపోకలు కొనసాగించాలని ఎస్ఐ నరేందర్ ఆర్టీసీ కార్మికులకు సూచించారు. ప్రైవేటు వాహనాల వారు కూడా వారికి నిర్దేశించిన స్థలాల్లోనే వాటిని నిలపాలని, లోకల్ ఆటోలకు కూడా ఏర్పాటు చేయిస్తున్నట్లు తెలిపారు.

మద్యం దుకాణాల్లో తనిఖీ

నారాయణఖేడ్, డిసెంబరు 31: నారాయణఖేడ్ ప్రాంతంలోని పలు మద్యం దుకాణాలను ఆదివారం ఎక్సైజ్ సూపరిండెంట్ చంద్రయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల బీజేపీ నాయకులు నారాయణఖేడ్ ప్రాంతంలో మద్యం అధిక ధరలకు విక్రయించడమే కాకుండా కల్తీ మద్యం విక్రయిస్తున్నారని ఆందోళన చేశారు. దీంతో స్పందించిన ఎక్సైజ్ సూపరిండెంట్ పలు మద్యం దుకాణాలను తనిఖీలు నిర్వహించారు. ఆయన వెంట స్థానిక సీఐ మహేశ్, ఎస్ఐలు సూర్యప్రకాశ్, కిరణ్‌గౌడ్, గంగాధర్, సిబ్బంది ఉన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలతో మానసికోల్లాసం



ప్రతిభ చూపిన విద్యార్థినికి ప్రోత్సాహకం, షీల్డ్‌ను అందజేస్తున్న డీఎస్పీ రవి

- సృజనాత్మకతను వెలికితీయవచ్చు
- డీఎస్పీ నల్లమల రవి

జహీరాబాద్, డిసెంబరు 31: సాంస్కృతిక కార్యక్రమాలతో మానసికోల్లాసం లభిస్తుందని జహీరాబాద్ డీఎస్పీ నల్లమల రవి అన్నారు. ఆదివారం జహీరాబాద్ పట్టణంలోని వాసవీ కల్యాణ మండపంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం వల్ల ప్రజలు, ప్రదర్శనలు చేసేవారు ఎంతో ఉత్సాహంగా ఉంటారన్నారు. నామసుబ్రమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం వల్ల విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో యువ డ్యాన్స్ మాస్టర్లు పాల్గొని చేపట్టిన ప్రదర్శనలు అందరిని అలరించాయన్నారు. ఇదిలా ఉండగా ప్రతిభను కనబర్చిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో నామసుబ్రమ్మ ట్రస్ట్ అధ్యక్షుడు నామ రవికిరణ్‌గుప్తా, ప్రముఖ చలనచిత్ర డైరెక్టర్ క్రిష్ణచంద్రబీహారి, నారాయణయాదవ్, వెంకటాచారి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణల్లో పాల్గొన్న డీఎస్పీ

జహీరాబాద్ పట్టణంలోని దత్తగిరి కాలనీలో గల బసవమంటపంలో రాష్ట్రీయ బసవదళ్ ఆధ్వర్యంలో, పట్టణంలోని అనుభవ మంటపంలో వీరశైవలింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2018 క్యాలెండర్లను ఆదివారం డీఎస్పీ నల్లమల రవి ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్న డీఎస్పీ నల్లమలరవి మాట్లాడుతూ కాలం ఎంతో విలువైందని, కాలాన్ని సద్వినియోగం చేసుకుని అందరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని కోరుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో జగద్గురు గంగామాతాజీ, సద్గురు బసవలింగ పట్టదేవరు, రాష్ట్రీయ బసవదళ్ అధ్యక్షుడు శంకర్‌పటేల్, నాయకులు శరణప్ప, బసయ్యస్వామి, వీరశైవలింగాయత్ సమాజ్ మాజీ అధ్యక్షుడు నాగేంద్రప్ప, సమాజ్ కార్యదర్శి ఆర్.సుభాష్, అక్కనబళగ అధ్యక్ష, కార్యదర్శులు మంగలకౌలాస్, అరుణచించోలి, బస్వరాజ్‌మడపతి పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఎస్పీ నల్లమల రవి

జహీరాబాద్ ఎస్‌ఐ రాజశేఖర్‌కు పదోన్నతి



సీఐగా పదోన్నతి పొందిన రాజశేఖర్‌కు స్టార్లను పెడుతున్న ఎస్పీ

జహీరాబాద్, డిసెంబరు 31: జహీరాబాద్ పట్టణ ఎస్‌ఐగా పని చేసిన రాజశేఖర్‌కు సీఐగా పదోన్నతి లభించింది. ఈ మేరకు జిల్లా ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి పదోన్నతి పొందిన రాజశేఖర్‌కు స్టార్లను తొడిగారు. జహీరాబాద్ పట్టణంలో సుమారు రెండు సంవత్సరాల పాటు ఎస్‌ఐగా విధులు నిర్వహించి అన్ని వర్గాల వారిని కలుపుకునిపోతూ మంచి పేరును తెచ్చుకున్నారు. ఇదే తరహాలో సీఐగా పదోన్నతిపై విధులు నిర్వహిస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి ఆయనకు సూచించారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గీతారెడ్డి



జహీరాబాద్‌టౌన్, డిసెంబరు 31: నూతన సంవత్సరం 2018 పురస్కరించుకుని ఎమ్మెల్యే జె.గీతారెడ్డి నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలందరు ఆయురారోగ్యాలతో పాటు సుఖసంతోషాలతో ఉండాలని, నియోజకవర్గం వివిధ రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు.

బసవేశ్వరుడి విగ్రహావిష్కరణ



తాట్‌పల్లిలో బసవేశ్వరుడి విగ్రహాన్ని ఆవిష్కరించిన దృశ్యం

న్యాల్‌కల్, డిసెంబరు 31: తాట్‌పల్లి గ్రామంలో ఆదివారం అశ్వారూఢ బసవేశ్వరుడి విగ్రహాన్ని కూడలసంగం బసవధర్మ పీఠాధిపతి జగద్గురు గంగామాతాజీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 12 శతాబ్దంలో సమసమాజ స్థాపన కోసం బసవేశ్వరుడు ఎంతో కృషి చేశాడన్నారు. లింగబేధం లేకుండా అన్ని వర్గాల వారు సమానమనే భావన ప్రతి ఒక్కరిలో కల్పించేందుకు కృషి చేశారన్నారు. మహిళా సమాజ అభ్యున్నతి కోసం పాటుపడ్డారన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శారదభాస్కర్ రెడ్డి, ఎంపీపీ కమలాబాయి పాండురంగారావు పాటిల్, ఎంపీటీసీ నర్సింహారెడ్డి, సర్పంచ్ చంద్రకళ, తాలుకా లింగాయత్‌సమాజ్ అధ్యక్షుడు మల్లికార్జున్‌పాటిల్, డీసీఎంఎస్ ఛైర్మన్ సిద్దన్నపాటిల్, నారాయణఖేడ్ తాలుకా లింగాయత్ సమాజ్ అధ్యక్షుడు ఆనంద్ స్వరూప్ శెట్కార్, సమాజ యువత అధ్యక్షుడు అప్పారావు శెట్కార్, సీడీసీ ఛైర్మన్ ఉమాకాంత్‌పాటిల్, లింగాయత్‌సమాజ్ సంగారెడ్డి యువ నాయకులు శ్రీకాంత్, గుంజేటి ఎంపీటీసీ చంద్రప్ప, మండల లింగాయత్ సమాజ్ అధ్యక్షుడు శివరాజ్, రాష్ట్రీయ బసవదళ్ జహీరాబాద్ గౌరవ అధ్యక్షుడు శరణప్ప, మహీంద్రా కాలనీ లింగాయత్ సమాజ్ అధ్యక్షుడు బస్వరాజ్, బసవ సేవా సమితి స్థాపకులు కప్లిబస్వరాజ్, బసవ సేవా సమితి అధ్యక్షుడు గురప్ప, అనుభవమండపం అక్కనబళగ అధ్యక్షుడు మంగళకౌలాస్, శోభరాజ్‌కుమార్, అప్పారావు పాల్గొన్నారు.

నేటి నుంచి మోతీమాత జాతర

- కమనీయ ప్రకృతి ఒడిలో గిరిపుత్రుల జాతర
- తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రల నుంచి అధిక సంఖ్యలో తరలిరానున్న భక్తులు

జహీరాబాద్ రూరల్, డిసెంబరు 31: ప్రకృతికి పచ్చటికోక చుట్టినట్టు ఉండే సుందర, రమణీయ వాతావరణం మధ్య గిరిపుత్రుల ఆరాధ్యదైవం మోతీమాత జాతర మహోత్సవాలు సోమవారం నుంచి ఘనంగా జరుగనున్నాయి. నేడు, రేపు జరిగే జాతర మహోత్సవానికి తెలంగాణతో పాటు కర్నాటక, మహారాష్ట్రలకు చెందిన గిరిజనులు హాజరై అమ్మవారిని దర్శించుకోనున్నారు. మొగుడంపల్లి మండలంలోని విట్టునాయక్ తండా పంచాయతీ పరిధిలోని ఉప్పరిపల్లి తండా శివారులో కొలువుదీరి ఉంది మోతీమాత. కొండగట్టు అంచున, చుట్టూ పచ్చటి చెట్టూ చేమతో కూడి, కొండలపై నుంచి జాలువారే జలపాతాల హొయల చెంతనే ఆహ్లాదకరమైన రమణీయ ప్రకృతి ఒడిలో ఈ ఆలయం ఉండడంతో భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. జనావాసాలు లేని ఈ ప్రాంతంలోని ఆలయంలో నిత్య పూజలు జరుగుతుండడం విశేషం. ప్రతి ఏటా ఈ ఆలయంలో పెద్ద ఎత్తున భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహిస్తూవుండడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఉత్సవాల్లో గిరిజనులే కాకుండా, గిరిజనేతరులు కూడా అధిక సంఖ్యలో పాల్గొంటారు. ఉత్సవాల్లో గిరిజనులు వయోబేధం లేకుండా గుంపుగుంపులుగా ఏర్పడి గిరిజన పాటలు, ఆటలతో లయబద్ధంగా నృత్యాలతో సందడి చేస్తారు.



ఆలయంలో కొలువుదీరిన అమ్మవారు

నేటి కార్యక్రమాలు

సోమవారం ధ్వజారోహణం, అమ్మవారికి ప్రత్యేక పూజలు, మంగళవారం భవానీమాత పూజాకార్యక్రమాలు, భజనలు, కీర్తనలు తదితర కార్యక్రమాలు ఉంటాయని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.



జాతరకు ముస్తాబైన మోతీమాత ఆలయం

ఏర్పాట్లను పరిశీలించిన జేసీ



జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న జేసీ వాసం వెంకటేశ్వర్లు

జహీరాబాద్, డిసెంబరు 31: మొగుడంపల్లి మండలంలోని ఉప్పరిపల్లి తండాలో నేటి నుంచి ప్రారంభం కానున్న మోతీమాత జాతర ఉత్సవ ఏర్పాట్లను ఆదివారం జిల్లా జేసీ వాసం వెంకటేశ్వర్లు పరిశీలించారు. ముందుగా ఆయన మోతీమాతను దర్శించుకున్నారు. జాతర వివరాలు, ఏర్పాట్లు తదితర అంశాలపై జేసీ ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులతో చర్చించారు. జాతర కార్యక్రమానికి కర్నాటక, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన భక్తులు వస్తున్నందున ఏర్పాట్లలో నిర్లక్ష్యం జరుగకూడదని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఆర్డీవో అబ్దుల్ హమీద్, తహసీల్దార్, జడ్పీటీసీ కిషన్‌రావు పవార్, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మనియార్‌పల్లి దావీదు జీవితచరిత్ర నాటకం

కోహీర్, డిసెంబరు 31: మండల పరిధిలోని మనియార్‌పల్లి గ్రామంలో జనవరి 2, 4, 6 తేదీల్లో దావీదు మహారాజ్ జీవిత చరిత్ర బయలు నాటకం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఆయా తేదీల్లో నాటకం రాత్రి 9.30 గంటలకు ప్రారంభించడం జరుగుతుందన్నారు. మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు బయలు నాటకాన్ని చూసేందుకు తరలిరావాలని వారు కోరారు.

2న భవానీమాత యజ్ఞం

జహీరాబాద్ టౌన్, డిసెంబరు 31: జహీరాబాద్ సమీపంలోని హోతి(కె)శివారులో గల భవానీమాత ఆలయంలో జనవరి 2న భవానీమాత యజ్ఞం నిర్వహించడం జరుగుతుందని ఆలయ పూజారి శ్రీమంత్ తెలిపారు. కుడంబల్ ఆయి పర్యవేక్షణలో వేదపండితులు గణేష్ దీక్షితులు యజ్ఞాన్ని నిర్వహిస్తున్నారన్నారు. లోకకల్యాణార్థం కోసం తలపెట్టిన యజ్ఞంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

2 నుంచి గ్రామసభలు

కోహీర్, డిసెంబరు 31: మండలంలోని ఆయా గ్రామాల్లో జనవరి 2 నుంచి గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. సంపూర్ణ పారిశుధ్యంలో భాగంగా, గ్రామ సమస్యలపై ఈ సభలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జనవరి 2న బడంపేట, బిలాల్‌పూర్, పోతిరెడ్డిపల్లి, మాచిరెడ్డిపల్లి, 3న పర్శపల్లి, పైడిగుమ్మల్, నాగిరెడ్డిపల్లి, సజ్జాపూర్, మద్రి, 4న గొటిగార్‌పల్లి, గురుజువాడ, మనియార్‌పల్లి, చింతల్‌ఘట్, 5న కోహీర్, పిచేరాగడి, దిగ్వాల్, కవేలి, రాజనెల్లి, 6న ఖానాపూర్, వెంకటాపూర్ గ్రామాలలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

2017 తిరిగిరాని జ్ఞాపకాలమ్

ఎన్నో చేదు, తీపి జ్ఞాపకాలను మిగిల్చి.. మరెన్నో కొత్త ఒరవడులకు బాటలు వేసి, పలు చరిత్రాత్మక ఘట్టాలకు వేదికైన 2017 కాలగర్భంలో కలిసిపోయింది. గడిచిన ఏడాదిలో ఉమ్మడి మెదక్ జిల్లాలో సాంఘిక, సామాజిక, రాజకీయ మార్పులు చోటు చేసుకున్నాయి. ఎన్నో ఘటనలకు నిలయమైన 2017లోని ముఖ్య ఘట్టాలు జిల్లాల వారీగా మీకోసం..

సిద్దిపేట జిల్లా

మార్చి

3: దుబ్బాక ఎస్ఐ చిట్టిబాబు పోలీస్‌స్టేషన్ క్వార్టర్స్‌లో భార్య రేఖను రివాల్వర్‌తో కాల్చి చంపి, తర్వాత తానూ కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మొదట ఉన్నతాధికారుల వేధింపులే ఇందుకు కారణమన్న ఆరోపణలు వచ్చాయి. కానీ తర్వాత కుటుంబ కలహాలే కారణమని కుమారుడు ప్రేమ్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సమస్య సద్దుమనిగింది.





ఏప్రిల్

6: దుబ్బాక బీసీ కాలనీలో మంత్రాల నెపంతో భార్యభర్తలు కడవెర్గు సుదర్శన్, బాలమణిపై దాడి చేశారు. అనంతరం కిరోసిన్ పోసి నిప్పంటించి, సజీవ దహనం చేశారు. అసలు విషయం భూవివాదమని విచారణలో తేలింది. ప్లాట్ స్థలం విషయంలో అన్నదమ్ముల గొడవలు, పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు ఇందుకు కారణం.



జూన్

14: ఉదయం 11 గంటలకు కుకునూరుపల్లి ఎఐ ప్రభాకర్‌రెడ్డి పోలీస్ క్వార్టర్స్‌లో ఆత్మహత్య చేసుకున్నారు. మామూళ్ల కోసం ఉన్నతాధికారుల వేధింపులే ఇందుకు కారణమన్న ఆరోపణలు మొదట వెల్లువెత్తాయి. ఈ విషయం తెలియగానే వివిధ పక్షాల ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఎదుట రాజీవ్ రహదారిపై పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. తదనంతర పరిణామాలు రాష్ట్ర స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. ఎస్ఐ మిత్రులు వివాహేతర సంబంధంతో ఏర్పడిన గొడవల పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. వివాదానికి కారణమైన శిరీషపై ఎస్ఐ అత్యాచారయత్నం చేశాడని, అది బయటపడుతుందన్న భయంతో ఆత్మహత్య చేసుకున్నాడని ఉన్నతాధికారుల విచారణలో వెల్లడైంది.

20: కొండపాకలో గొర్రెల పంపిణీ పథకానికి సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారు. ప్రభుత్వం సరఫరా చేసిన గొర్రెలను పెంచితే మూడేళ్లలో మంద మూడింతలవుతుందని సీఎం చెప్పారు.

17: మల్లన్నసాగర్ ముంపు గ్రామం వేములఘాట్‌లో భూనిర్వాసితుల రిలే నిరాహారదీక్షలు 500 రోజులకు చేరాయి. 2013 చట్టం ప్రకారమే భూసేకరణ చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తూ హైకోర్టులో కేసులు వేశారు. 500వ రోజు దీక్షలో టీజేఏసీ చైర్మన్ కోదండరామ్ మాట్లాడారు.

అక్టోబరు



11: దుద్దెడ శివారులో సిద్దిపేట కలెక్టర్, సీపీ కార్యాలయాలు, మెడికల్ కాలేజీ భవనాల నిర్మాణానికి ముఖ్యమంత్రి కేసీఆర్ భూమిపూజ చేశారు. అనంతరం సిద్దిపేటలో భారీ బహిరంగ సభ జరిగింది. 2016లో ఇదే తేదిన వచ్చి సిద్దిపేట జిల్లాను ప్రారంభించారు. సరిగ్గా ఏడాది తర్వాత మళ్లీ వచ్చారు. తాను శంకుస్థాపన చేసిన భవనాలను 2018 అక్టోబర్‌లో మళ్లీ వచ్చి ప్రారంభిస్తానని చెప్పారు.

నవంబరు





24: దుద్దెడ శివార్లలో శిక్షణ విమానం గాలిలో పేలి కూలింది. పైలట్ ప్యారాచూట్ సహాయంతో కిందికి దిగి ప్రాణాలతో బయటపడింది. అటవీ ప్రాంతంలో కూలడంతో పెను ప్రమాదం తప్పింది. కాగా హకీంపేట ఎయిర్ ఫోర్స్ అకాడమీ నుంచి బయల్దేరిన ఈ శిక్షణ విమానాన్ని మహిళా పైలెట్ రశీ రహేనా ఇటువైపు తీసుకొచ్చింది. సిగ్నల్స్ సమస్యతో విమానం కుప్పకూలి దగ్ధమైంది.

డిసెంబరు

3: జగదేవ్‌పూర్ మండలం దౌలాపూర్‌కు చెందిన పీజీ విద్యార్థి మురళి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రభుత్వ ఉద్యోగం వచ్చే అవకాశం లేదని మనస్తాపానికి గురై బలవన్మరణం పొందాడు. ఈ ఘటనతో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం తరపున మంత్రి హరీశ్‌రావు మురళి కుటుంబానికి రూ. పది లక్షలు అందజేశారు.

19: అక్కన్నపేట మండలం పోతారం (జే) గ్రామ పంచాయితీ పరిధిలోని తురకవాని కుంటలో రైతు, టీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు గుండం భగవాన్‌రెడ్డి, కుమారుడు ప్రేమ్‌చందర్‌రెడ్డి, కుమార్తె రోజా మృతిచెందారు. తెల్లవారుజామున భార్యతో సహ ఇద్దరు పిల్లలకు పురుగుల మందు తాగించిన భగవాన్‌రెడ్డి ఇంట్లో ఉరేసుకుని మృతి చెందాడు. భార్య రాజవ్వ చికిత్స పొందుతున్నది. భగవాన్‌రెడ్డి రాసిన సూసైడ్ నోట్‌లో అప్పుల బాధతో ఈ చర్యకు పాల్పడినట్లు పేర్కొన్నారు.

22: యాదాద్రి జిల్లా రాజపేట ఫౌల్ట్రీఫాంలో పనిచేస్తున్న జగదేవ్‌పూర్ మండలం మునిగడపకు చెందిన బాలరాజ్ కుంటుంబంలోని ఏడుగురు ఆహారంలో విషం కలుపుకుని మృతిచెందారు. ఈ ఘటనలో బాలరాజుతో పాటు భార్య తిరుమల, కుమార్తె శ్రావణి, కుమారులు చింటు, బన్ని, అత్త భారతమ్మ, మామ బాలనర్సింహలు మృతి చెందారు. ఆర్థిక ఇబ్బందులే ఈ బలవన్మరణానికి కారణం.



మృతిచెందిన ప్రేమ్‌చందర్‌రెడ్డి, రోజా(ఫైల్)

మెదక్ జిల్లా



జనవరి

23: పాపన్నపేట మండలం కొత్తపల్లికి చెందిన డిగ్రీ విద్యార్థి ప్రశాంత్ తోటి స్నేహితులతో కలిసి హవేళీ ఘణపూర్‌లోని దేవుని చెరువులో స్నానానికి వెళ్లారు. ప్రమాదవశాత్తు నీట మునిగి మృతిచెందిన ప్రశాంత్ మృతదేహం లభ్యం కాకపోవడంతో తల్లిదండ్రులు మెదక్‌లోని కలెక్టరేట్‌కు వచ్చి జేసీ సురేష్‌బాబు కాళ్లపై పడి ప్రాధేయపడ్డారు.



మార్చి

1: నార్సింగి మండలం జప్తి శివునూర్‌లో సెక్స్ వర్కర్ల కాలనీపై రాత్రి పోలీసులు ఆకస్మిక దాడులు జరిపి సుమారు 70మందిని అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేశారు.

ఏప్రిల్

19: టీఆర్ఎస్ ఆవిర్భావ సభ కోసం నిధుల సేకరన కోసం మంత్రి హరీశ్‌రావు, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి మెదక్‌లోని చంద్రభవన్ హోటల్‌లో టీ అమ్మారు. దీంతో హోటల్ నిర్వాహకులు మంత్రికి రూ. లక్షా 10 వేల మొత్తాన్ని విరాళంగా ఇచ్చారు.





సెప్టెంబరు

25: భూప్రక్షాళన కార్యక్రమాన్ని పరిశీలించేందుకు గవర్నర్ నరసింహన్ మెదక్ మండలం పాషాపూర్ గ్రామానికి వచ్చారు. అక్కడ రైతులతో మాట్లాడి సమీపంలోని గుడిసెల్లోకి వెళ్లి వారి సమస్యలు, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై ఆరా తీసారు.



జూలై

2: సెలవు రోజు అధికారులు విశ్రాంతి తీసుకుంటారు. కానీ మెదక్ కలెక్టర్ వారాంతంలో కుటుంబీకులతో కలిసి వ్యవసాయ పనుల పరిశీలనకై వెళ్తుంటారు. మెదక్ మండలం అవుసులపల్లిలో ఓ రైతు పొలంలో కలెక్టర్ భారతిహోళికేరి వరి నాట్లు వేశారు.

13: పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు రామాయంపేట మండలం ఝాన్సిలింగాపూర్ వెళ్తూ రోడ్డుపక్కన పొలంలో నాట్లు వేస్తున్న కూలీలను చూసి డిప్యూటీస్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి తన వాహనం నుంచి దిగి పొలంలోకి వెళ్లారు. కూలీలతో కలిసి వరినాట్లు వేశారు.

నవంబరు

9: నిజాంసాగర్, ఎస్సార్ఎస్పీకి ప్రభుత్వం సింగూరు నుంచి నీటిని విడుదల చేసింది. సుమారు 15 రోజుల పాటు జిల్లా మీదుగా మంజీరా జలాలు తరలివెళ్లాయి. ఈసందర్భంలో పాపన్నపేట మండలంలోని ఏడుపాయల వనదుర్గామాత ఆలయం జలదిగ్బంధంలో చిక్కుకుంది. వరద ఉధృతి కొనసాగినంత కాలం అమ్మవారి దర్శనాన్ని నిలిపివేసారు.



సంగారెడ్డి జిల్లా

జనవరి

24: సంగారెడ్డి మండలం ఇస్మాయిల్‌ఖాన్ పేటలో కాటమరాయుడు సినిమా షూటింగ్ జరిగింది. షూటింగ్‌లో పాల్గొన్న హీరో పవన్ కళ్యాణ్‌ను చూడడానికి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.



మార్చి

9: మూడేళ్లలో టీఆర్ఎస్ ఎమ్మెల్యేల పనితీరుపై ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ రహస్యంగా రెండు సార్లు నిర్వహించిన సర్వే ఫలితాలను వెల్లడించడం కలకలం రేపింది. ఈ సర్వేలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ సంగారెడ్డి జిల్లాలో మొదటి స్థానంలో ఉండగా, ఉమ్మడి మెదక్ జిల్లాలో మూడోస్థానంలో నిలిచారు. మొదటి స్థానంలో గజ్వేల్ ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి కేసీఆర్, రెండోస్థానంలో సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, నాలుగో స్థానంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, చివరి స్థానాల్లో అందోలు, పటాన్‌చెరు ఎమ్మెల్యేలు బాబుమోహన్, మహిపాల్‌రెడ్డి ఉండడం చర్చనీయాంశమైంది.

ఏప్రిల్



26 : బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు రెండు దశాబ్దాల తర్వాత సంగారెడ్డి శివారులోని మల్కాపూర్‌లోని గోకుల్ ఫంక్షన్ హాల్‌లో ప్రారంభమయ్యాయి. రెండు రోజులపాటు జరిగిన ఈ సమావేశాల్లో కేంద్ర మంత్రులు హన్సీరాజ్ గంగరాజ్, బండారు దత్తాత్రేయ, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, జాతీయ ప్రధాన కార్యదర్శులు మురళీధర్ రావు, సౌధాన్‌సింగ్, శాసనసభ పక్షనేత కిషన్‌రెడ్డి పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్ధేశం చేశారు.

మే



26 : సంగారెడ్డిలో నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఒక్కో రైతుకు రూ.2లక్షల రూణమాఫీని ఏకకాలంలో అమలు చేస్తామని ప్రకటించారు. సమావేశంలో జిల్లా ముఖ్య నేతలు దామోదర్ రాజనర్సింహ, గీతారెడ్డి, సునీతారెడ్డి, జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జూన్

1: సంగారెడ్డిలో నిర్వహించిన కాంగ్రెస్ ప్రజాగర్జన సభలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఇందిరమ్మను పార్లమెంట్‌కు గెలిపించిన ఈ జిల్లా ప్రజలే ఇప్పుడు కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని రాహుల్‌గాంధీ కోరారు.

2 : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డిలో జరిగిన వేడుకలలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.పీ.సింగ్ పాల్గొన్నారు. అవతరణ, స్వాతంత్ర్య వేడుకలకు మంత్రులు మాత్రమే హాజరై పతాకావిషరణ చేయడం సాంప్రదాయంగా వస్తున్నది. అయితే గత ఏడాది జిల్లాలో పునర్విభజన జరగడంతో జిల్లాకో మంత్రి లేకుండా పోయారు. దాంతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వచ్చి పతాకావిష్కరణ చేసి, జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించడం చర్చనీయాంశమైంది.

15 : వర్షాకాలం ప్రారంభంలోనే కూరిసిన భారీ వర్షాలకు పలు ప్రాంతాలు జలమయయ్యాయి. సంగారెడ్డిలోని కాలనీలు, ఇళ్లలోకి నీళ్లు వచ్చాయి. పలు చోట్ల చెట్లు, స్తంభాలు విరిగి పోయాయి. రాయికోడ్ మండలం సిరూర్‌లో పిడుగు పడి గేదె మరణించింది.

17: దేశంలోనే మొట్టమొదటి మెడికల్ డివైజ్ పార్కు అమీన్‌పూర్ మండలం సుల్తాన్‌పూర్‌లో ఏర్పాటైంది. 250 ఎకరాల్లో ఏర్పాటైన ఈ పార్కును నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు, ఐటీ శాఖ కే తారక రామారావు ప్రారంభించారు.







ఆగస్టు



17: మెడికల్ కాలేజీని సిద్దిపేటకు తరలించారంటూ సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంగారెడ్డిలో చేపట్టిన ఆమరణ దీక్షను పోలీసులు భగ్నం చేసి, అదుపులోకి తీసుకున్నారు. అంతకుముందు కాంగ్రెస్ కార్యకర్తలు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

28 : సంగారెడ్డి మండలం ఇస్మాయిల్‌ఖాన్‌పేటలో నిర్మించిన పాలిటెక్నిక్ కళాశాల భవనాన్ని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ప్రారంభించారు.

జూలై



29 : గుమ్మడిదల మండలం అన్నారంలో ప్రీమియర్ సోలార్ పరిశ్రమ విస్తరణ, 200 ఎంవీ ఆటోమేటిక్ సోలార్ న్యూడుల్స్ యూనిట్‌ను రాష్ట్ర రవాణా మంత్రి మహేందర్‌రెడ్డితో కలిసి ఐటి మంత్రి కేటీఆర్ ప్రారంభించారు.

సెప్టెంబరు

6 : పుల్‌కల్ మండలం బొమ్మారెడ్డిగూడెంలో 2015 నవంబరు 28న బోరు బావి గుంతలో పడి బాలుడు బైరు రాకేశ్(3) మృతిచెందడానికి కారణమైన వారికి మెదక్ సెషన్స్ కోర్టు జడ్జి వాణి శిక్ష విధించారు. భూమి యాజమాని కుమ్మరి రాములు, రిగ్గు యజమాని కావటి వెంకటేశ్‌కు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 10,000 జరిమానా విధిస్తూ జడ్జి వాణి తీర్పు ఇచ్చారు.



అక్టోబరు

17 : ఆర్థిక ఇబ్బందులతో అమీన్‌పూర్‌లో ఓ కుటుంబం ఆత్మహత్య చేసుకోవడం సంచలనమైంది. షేర్ బ్రోకర్‌గా పని చేసే ప్రభాకర్‌రెడ్డి ఆర్థికంగా దెబ్బతినడంతో మార్గం మధ్యలోనే విషం కలిపిన కూల్ డ్రింక్‌ను అందరికి ఇచ్చి, తాను తాగి మరణించడం హృదయ విదారకంగా మారింది.

నవంబరు



1 : కులమత రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని కాకినాడ శ్రీపీఠం అధిపతి స్వామి పరిపూర్ణానంద పిలుపునిచ్చారు. నారాయణఖేడ్‌లో 300 ఏళ్ల నాటి చరిత్ర ఉన్న రామాలయ జీర్ణోద్ధరణ చేపట్టాలన్నారు. ఇక్కడి తహసీల్ మైదానంలో వేలాదిమంది ప్రజల సమీక్షంలో రాష్ట్రీయ హిందూసేన ఆవిర్భావాన్ని స్వామి పరిపూర్ణానంద ప్రకటించారు.

డిసెంబరు



27: మిస్ వరల్డ్ ఆస్ట్రేలియా-2017 ఎస్మా వోలోదర్ రామచంద్రాపురం మండలం వెలిమెలలోని గాడియం అంతర్జాతీయ పాఠశాలకు వచ్చారు. హింసాత్మక చర్యల నుంచి బాల బాలికలకు రక్షణ కల్పించాలని ఆమె సూచించారు.

రక్త సంబంధాలు



Panditi Meenakshi pavan
Senior Faculty

ప్రస్తుత పోటీ పరీక్షల్లో రక్తసంబంధాలపై మూడు లేదా నాలుగు ప్రశ్నలు తప్పనిసరిగా ఉంటున్నాయి. వివిధ ప్రశ్నల తీరును అభ్యర్థి సులువుగా అర్థంచేసుకొని స్పష్టమైన అవగాహన ఏర్పరచుకోవాలనే ఉద్దేశంతో ఈ టాపిక్‌కు సంబంధించి ఐదు విధాల ప్రశ్నలను, వివరణలను అందిస్తున్నాం. ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో అభ్యర్థి నూరు శాతం మార్కులు సాధించడానికి రక్త సంబంధాలపై (fundamentals) పూర్తి అవగాహన అవసరం. కొన్ని ముఖ్య ఫండమెంటల్స్‌ను ఈ దిగువ తెలియజేస్తున్నాం. అభ్యర్థి జాగ్రత్తగా అవగాహన చేసుకొని సమాధానాన్ని గుర్తించాలి.

ఫండమెంటల్స్

1. తల్లి సోదరుడు - మేనమామ
2. మేనమామ భార్య - అత్తయ్య
3. తండ్రి సోదరి - మేనత్త
4. మేనత్త భర్త - మామయ్య
5. భార్య లేక భర్త తండ్రి - మామగారు
6. భార్య లేదా భర్త తల్లి - అత్తగారు

ఈ ఆరు సంబంధాలు చాల జాగ్రత్తగా గుర్తుపెట్టుకోవాలి.
తండ్రి సోదరుడు - పెదనాన్న లేదా చిన్నాన్న
తల్లి లేదా తండ్రి కుమారుడు - సోదరుడు
తల్లి లేదా తండ్రి కుమార్తె - సోదరి
తల్లి లేదా తండ్రి ఏకైక కుమారుడు - అతనే (Himself)
తల్లి లేదా తండ్రి ఏకైక కుమార్తె - ఆమెనే (Herself)
తల్లి తల్లి - అమ్మమ్మ
తండ్రి తల్లి - నాయనమ్మ
తల్లి సోదరి - పెద్దమ్మ లేదా చిన్నమ్మ లేదా పినతల్లి
కుమారుని భార్య - కోడలు
కుమార్తె భర్త - అల్లుడు
మేనత్త లేదా మేనమామ కుమారుడు - కజిన్
మేనత్త లేదా మేనమామ కుమార్తె - కజిన్
భర్త లేదా భార్య సోదరి -వదిన లేదా మరదలు
భర్త సోదరుడు - బావ లేదా మరిది
భార్య సోదరుడు - బావమరిది
అన్న భార్య - వదిన
తమ్ముని భార్య - మరదలు
సోదరి భర్త - బావ
మా తాతగారి ఏకైక కుమారుడు - తండ్రి
చెపుతున్న వ్యక్తి పురుషుడు అయినప్పుడు సోదరి కొడుకు - మేనల్లుడు
సోదరి కూతురు - మేనకోడలు
చెపుతున్న వ్యక్తి స్త్రీ అయినప్పుడు సోదరుడి కుమారుడు - మేనల్లుడు
సోదరుడి కుమార్తె - మేనకోడలు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమారుడు - మనవడు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమార్తె - మనుమరాలు

మోడల్ - 1

ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలు డైరెక్ట్‌గా గాని అంటే ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, పార్కులో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, రోడ్డుపై వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ రేడియో వింటున్న వ్యక్తిని చూపిస్తూ అని ఈ విధంగా ఇన్‌డైరెక్ట్‌గా గాని ఉంటాయి. కాబట్టి అభ్యర్థి చాల నిశితంగా పరిశీలిస్తూ అవగాహన చేసుకొని పూర్తిగా జాగ్రత్తగా సమాధానం గుర్తించాల్సి వుంటుంది.

1. ఫొటోలో గల ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా అంటున్నాడు, "అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు" అయిన అజయ్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?
ఎ) తండ్రి బి) కుమారుడు
సి) సోదరుడు డి) ఎవరూకాదు
సమాధానం : (బి)
వివరణ : ప్రశ్నలో అతను అంటే ఫొటోలోని వ్యక్తిగాను, నా అంటే చెపుతున్న వ్యక్తి అజయ్‌గాను భావించాలి.
అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు
నా తల్లి భర్త అంటే అజయ్ తల్లికి భర్త అంటే అజయ్ తండ్రి.
నాతల్లి భర్త కుమార్తె అంటే అజయ్ తండ్రికి కుమార్తె అంటే అజయ్‌కు సోదరి
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుడు అంటే అజయ్ సోదరికి ఏకైక సోదరుడు అజయ్‌యే.
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు అంటే అజయ్‌కు కుమారుడు
కాబట్టి ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు కుమారుడు అవుతాడు.

2. అనిల్‌ను పరిచయం చేస్తూ సునీల్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు" అయితే సునీల్‌కు అనిల్ ఏమవుతాడు?
ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) కజిన్
సమాధానం : (డి)
వివరణ : అతను అంటే పరిచయం అవుతున్న వ్యక్తి అనిల్ నా అంటే పరిచయం చేస్తున్న వ్యక్తి సునీల్.
నా తండ్రి తల్లి అంటే సునీల్ తండ్రికి తల్లి అంటే సునీల్‌కు నాయనమ్మ
నా తండ్రి తల్లి ఏకైన కుమార్తె అంటే సునీల్ నాయనమ్మకు కుమార్తె అంటే సునీల్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు అంటే సునీల్‌కు మేనత్త కుమారుడు అంటే కజిన్.
కాబట్టి సునీల్‌కు అనిల్ కజిన్ అవుతాడు.

3. రేడియో వింటున్న ఒక బాలుని చూపిస్తూ అవినాష్ ఇలా అంటున్నాడు, "అతను నా తల్లికి తల్లి కుమారునికి ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు" అయిన అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి ఏమవుతాడు?
ఎ) మేనల్లుడు బి) మనవడు
సి) సోదరుడు డి) కుమారుడు
సమాధానం : (ఎ)
వివరణ : అతను అంటే రేడియో వింటున్న బాలుడు. నా అంటే చెపుతున్న వ్యక్తి అవినాష్.
నా తల్లి తల్లి అంటే అవినాష్ తల్లికి తల్లి అంటే అవినాష్ అమ్మమ్మ.
నా తల్లి తల్లి కుమారుడు అంటే అవినాష్ అమ్మమ్మకు కుమారుడు అంటే అవినాష్‌కు మేనమామ.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త అంటే అవినాష్ మేనమామకు ఏకైకసోదరి అనగా అవినాష్ తల్లికి భర్త అనగా అవినాష్‌కు తండ్రి.
నా తల్లికి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు అనగా అవినాష్ తండ్రికి కుమార్తె అనగా అవినాష్‌కు సోదరి.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు అంటే అవినాష్‌కు సోదరి కుమారుడు అంటే అవినాష్‌కు మేనల్లుడు.
అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి మేనల్లుడు అవుతాడు.

4. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిశాంత్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త" అయితే నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?
ఎ) మేనమామ బి) మామయ్య
సి) మేనల్లుడు డి) బావ
సమాధానం : (బి)
వివరణ : అతను అంటే ఫొటోలోని వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి నిశాంత్.
నా తండ్రి తల్లి అంటే నిశాంత్ తండ్రికి తల్లి అంటే నిశాంత్‌కు నాయనమ్మ.
నా తండ్రి తల్లి భర్త అంటే నిశాంత్ నాయనమ్మకు భర్త అంటే నిశాంత్‌కు తాతగారు.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుడు అంటే నిశాంత్ తాతగారికి ఏకైక కుమారుడు అంటే నిశాంత్‌కు తండ్రి.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి అంటే నిశాంత్ తండ్రికి సోదరి అంటే నిశాంత్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త అంటే నిశాంత్ మేనత్తకు భర్త అంటే నిశాంత్‌కు మామయ్య.
కాబట్టి నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి మామయ్య అవుతాడు.

5. పార్కుకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిరంజన్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త" అయిన పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు?
ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు
సమాధానం : (సి)
వివరణ: అతను అంటే పార్కుకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి నిరంజన్.
నా తండ్రి అత్త అంటే నిరంజన్ తండ్రికి అత్త అంటే నిరంజన్‌కు అమ్మమ్మ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్ అమ్మమ్మ భర్తకు ఏకైక కుమారుడు" అంటే నిరంజన్ తాతయ్యకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్‌కు మేనమామ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త అంటే నిరంజన్ మేనమామకు ఏకైక సోదరి భర్త" అంటే నిరంజన్ తల్లికి భర్త అంటే నిరంజన్‌కు తండ్రి.
అంటే నిరంజన్‌కు పార్కుకు వెళుతున్న వ్యక్తి తండ్రి ప్రశ్నలో పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు అని ఉంది. పార్కుకి వెళుతున్న వ్యక్తి నిరంజన్‌కు తండ్రి కాబట్టి అతనికి నిరంజన్ 'కుమారుడు' అవుతాడు.

రీజనింగ్

6. సినిమాకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ సుష్మ ఇలా అంటున్నది. "అతను నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు". అయితే సుష్మకు సినిమాకు వెళుతున్న వ్యక్తి ఏమవుతారు?
ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) బావ డి) కుమారుడు
సమాధానం : (ఎ)
వివరణ : అతను అంటే సినిమాకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి సుష్మ.
నా తండ్రి అత్త అంటే సుష్మ తండ్రికి అత్త అంటే సుష్మకు అమ్మమ్మ.
నా తండ్రి అత్త ఏకైన కుమార్తె అంటే సుష్మ అమ్మమ్మకు ఏకైక కుమార్తె అంటే సుష్మకు తల్లి.
నా తండ్రి అత్త ఏకైక కుమార్తెకు భర్త అంటే సుష్మ తల్లికి భర్త అంటే సుష్మకు తండ్రి.
నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు అంటే సుష్మ తండ్రికి కుమారుడు అంటే సుష్మకు సోదరుడు అవుతాడు.

7. వేదికపై ఉన్న మహిళను పరిచయం చేస్తూ అనుపమ్ ఇలా అంటున్నాడు, "ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైన కుమారుడు" అయితే అనుపమ్‌కు వేదికపై ఉన్న మహిళ ఏమవుతారు?
ఎ) మేనకోడలు బి) సోదరి
సి) భార్య డి) కుమార్తె
సమాధానం : (సి)
వివరణ : ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ
నా అంటే చెపుతున్న వ్యక్తి అనుపమ్.
ఆమె కుమారునికి తండ్రి అంటే ఆమెకు భర్త.
ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైక కుమారుడు.
ఆమెకు భర్త అనుపమ్ తండ్రికి ఏకైక కుమారుడు అంటే అనుపమే
ఆమెకు భర్త అనుపమే. కాబట్టి అనుపమ్‌కు ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ భార్య అవుతుంది.

8. ఒక మహిళను పరిచయం చేస్తూ మోహన్ ఇలా అంటున్నాడు, "ఆమె నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య" అయితే ఆ మహిళకు మోహన్ ఏమవుతాడు?
ఎ) మేనమామ బి) తాతగారు
సి) భర్త డి) మామగారు
సమాధానం : (డి)
వివరణ: ఆమె అంటే మహిళ. నా అంటే చెపుతున్న వ్యక్తి మోహన్.
నా తండ్రి భార్య అంటే మోహన్ తండ్రికి భార్య అంటూ మోహన్‌కు తల్లి.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుడు అంటే మోహన్ తల్లికి ఏకైక కుమారుడు అంటే మోహనే.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య అంటే మోహన్‌కు భార్య.
నా తండ్రి భార్యకు ఏకైన కుమారుని భార్య కుమారుడు అంటే మోహన్ భార్యకు కుమారుడు అంటే మోహన్ కుమారుడు.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య అంటే మోహన్ కుమారునికి భార్య అంటే మోహన్‌కి కోడలు. మోహన్‌కు ఆమె కోడలు అవుతుంది. ప్రశ్నలో ఆ మహిళకు మోహన్ ఏమవుతారు అని ఉంది. కాబట్టి ఆమెకు మోహన్ మామగారు అవుతారు.

9. విక్రమ్‌ను పరిచయం చేస్తూ ఉష ఇలా అంటున్నది, " అతను నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు" అయితే ఉషకు విక్రమ్ ఏమవుతాడు?
ఎ) కుమారుడు (బి) మేనల్లుడు
సి) అల్లుడు డి) మనుమడు
సమాధానం : (బి)
వివరణ: అతను అంటే విక్రమ్
నా అంటే చెబుతున్న వ్యక్తి
నా సోదరులలో ఒక సోదరుడు అంటే ఉష సోదరులలో ఒక సోదరుడు అంటే ఉషకు సోదరుడే
నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు అంటే ఉషకు సోదరుని కుమారుడు అంటే ఉషకు మేనల్లుడు.

Define population and community

Jr. Inter Botany



Y.Somaprasad Reddy
Senior Faculty

CHAPTER-13

ECOLOGICAL ADAPTATIONS, SUCCESSION AND ECOLOGICAL SERVICES

VERY SHORT ANSWER TYPE QUESTIONS [2 MARKS]

1. **Climax stage is achieved quickly in secondary succession as compared to primary succession. Why ?**
Ans. Some soil or sediment is present in secondary succession.

2. **Among bryophytes, lichens and ferns which one is a pioneer species in a xeric succession ?**
Ans. Lichens are pioneer species.

3. **Give any two examples of xerarch succession.**
Ans. Newly cooled larva, bare rock, desert.

4. **Name the type of land plants that can tolerate the salinities of the sea.**
Ans. Halophytes Ex: Rhizophora, Avicenia

5. **Define heliophytes and sciophytes. Name a plant from your locality that is either heliophyte or sciophyte.**
Ans. Plants which grow in direct sunlight are called heliophytes Ex : Tridax, grass Plants which grow in shady places are called sciophytes Ex : Ferns, Mosses

6. **Define population and community.**
Ans. Population : It is a group of similar individuals belonging to the same species found in an area.
Community : It is an assemblage of all the populations (belonging to different species) occurring in an area.

7. **Define communities. Who classified plant communities into hydrophytes, mesophytes and xerophytes ?**
Ans. 1. Community : An assemblage of all populations (belonging to different species) occurring in an area is called community.
2. Warming classified palnt communities into hydrophytes, mesophytes and xerophytes.

8. **Hydrophytes show reduced xylem. Why ?**
Ans. In hydrophytes, the absorption of water takes place through all over the surface of the plant body. So xylem is reduced.

SHORT ANSWER TYPE QUESTIONS [4 MARKS]

1. **What are hydrophytes? Briefly discuss the different kinds of hydrophytes with examples ?**
Ans. Plant growing in water or in very wet conditions are called hydrophytes.
Hydrophytes are 5 types based on the way of developing in water.
1. Free floating hydrophytes : They float freely on water. They have no contact with soil. Ex : Pistia, Lemna, Salvinia.
2. Rooted hydrophytes with floating leaves : Roots of these plants are fixed in mud. Leaves have long petioles and float on water surface. Ex : Nelumbo, Nymphaea and Victoria regia.
3. Submerged suepended hydrophytes : These are not rooted. But they are completely submerged and suspended in water. Ex : Hydrilla, and Utricularia
4. Submerged rooted hydrophytes : They are rooted at the bottom of the pond and remain submerged in water. Ex : Vallisneria
5. Amphibious plants : They live partly in air and partly in water. Ex : , Limnophila, Sagittaria and Typha

2. **Enumerate the morphological adaptations of hydrophytes.**
Ans. Morphological adaptations in hydrophytes :
1) Roots may be absent or poorty developed.
2) In some plants submerged leaves compensate for roots.
3) Root caps are usually absent. However in some amphibious plants which grow in mud, roots are well developed with distinct root caps.
4) In some plants, root caps are replaced by root pockets.
5) Roots, if present, are generally fibrous, adventitious, reduced in length, unbranched or poorly branched.
6) Stem is long, slender and flexible.
7) Leaves are thin, and either long and ribbon - shaped or long and linear or finely dissected.
8) Floating leaves are large and flat with their upper surfaces coated with tax.

3. **List out the anatomical adaptations of hydrophytes.**
Ans. Anatomical Adaptations :
1) Cuticle is totally absent in the submerged parts of the plants. It may be present as very fine film on the surface of parts that are exposed to atmosphere.
2) Thin walled epidermal cells help in absorption and assimilation by having chloroplasts.
3) Stomata are totally absent in submerged forms or non - functioinal as in Potamogeton.
4) The floating leaves of Nelumbo possess stomata only on the upper surface (epistomatous).
5) Mechanical tissues like collenchyma and sclerenchyma are absent, because the plants are not exposed to stress and strain.
6) Water is absorbed through all over the surface of plant body, so the xylem is poorly developed. But phloem is relatively better developed.
7) Aerenchyma present in all parts of all hydrophytes, provides buoyancy.

4. **Write a brief account on classification of xerophytes.**
Ans. Plants growing in water deficient or physiologically dry habitats are called xerophytes. Xerophytes are 3 types based on their morphology, physiology and life cycle pattern.
1. Ephemerals : These are annuals which complete their life cycle within 6 - 8 weeks. They are also called drought evaders or drought escapers. Ex : Tribulus
2. Succulents : These are drought avoiding plants. They absorb large amounts of water during rainy season and store in their parts in the form of mucilage. Those parts become fleshy and succulent. Stored water is used during dry periods.
Eg : (a) Root succulents - Asparagus;
(b) Stem succulents - Opuntia;
(c) Leaf succulents - Bryophyllum, Aloe
3. Non succulents - These are true xerophytes. These are perennial and withstand prolonged period of drought. Eg : Casuarina, Nerium.

5. **Enumerate the morphological adaptations of xerophytes.**
Ans. Morphological adaptations in xerophytes :
1) Roots are long with extensive branching spread over wide areas.
2) Root hairs and root caps are very well developed.
3) Stems are usually covered by hairs and or waxy coatings.
4) Stems are stunted, woody, hard and covered with thick bark.
5) Leaves are very much reduced, small, scale like and some times modified into spines to reduce the rate of transpiration.

6. **Give in detail the anatomical adaptations shown by xerophytes.**
Ans. Anatomical adaptations :
1) Epidermis is covered by thick cuticle to reduce transpiration.
2) Epidermal cells are thick walled and may have silica crystals.
3) Multilayered (multiple) epidermis is present as leaves of Nerium.
4) Leaves and stem of Calotropis consists of waxy coating.
5) Stomata are generally confined to lower epidermis of leaves (hypostomatous) and present in pits (sunken stomata) linked with hairs. Eg : Nerium.
6) Mesophyll in leaves is very well differentiated into palisade and spongy parenchyma.
7) Mechanical tissues are very well developed.
8) Vascular tissues are very well developed.

Scholarship Alert

Lok Sabha Research Fellowships 2018-19

Category: National
Description: To enthuse researchers with the opportunity to undertake research of high standards on parliamentary themes, Lok Sabha Secretariat is offering fellowships for two-years in the same.
Eligibility: The applying candidate should not be less than 25 years and not more than 70 years of age on the last date of application, with post- graduation degree in any social science discipline with outstanding research publications and academic record in any discipline related to parliamentary studies or expert in his or her area of interest.
Prizes & Rewards:INR 10L will be given for writing books and contingency grant of INR 50K for purchase of journals, books, stationaries, travel and other relate expenses. The grant will be given in installments upon satisfactory progress of the project.
Last Date to Apply: January 10, 2018
Application: Applications can be sent online as well as via post to The Director, Lok Sabha Secretariat, Room No. F-121, Parliamentary Library Building, New Delhi-110001.
Short Source URL: http://www.b4s.in/AJ/LSR3

Vel Tech Mahatma Gandhi National Merit Scholarship 2018

Category: National
Description: Students planning to pursue their higher education after class 12who are meritorious and have proven their caliber with academic excellence are invited under this scholarship to avail financial assistance for hassle-free continuation of their studies. The candidate will have to appear in the VTUEEE examination.
Eligibility: Students having cleared class 12 or appearing for the same in the coming examination of 2018 can apply for this scholarship.
Prizes & Rewards: Toppers of PCM and BPC will get 100% tuition fee waiver. Students who secure more than 95% will get 75% waiver in tuition fee, 90-94.9% scorers will get 50% waiver in tuition fee, 80- 89.9% will be given 25% scholarship towards their tuition fee and the ones who score between 70- 79.9% will be eligible for 10% off on tuition fee. Top rank holders will get varying tuition fee waiver based on their position in VTUEEExamination.
Last Date to Apply: January 15, 2018
Application: Application can be submitted online.
Short Source URL: http://www.b4s.in/AJ/VTM1

Humanities and Social Sciences Scholarship, IIT Gandhinagar 2018



Category: National
Description: Indian Institute of Technology, Gandhinagar is accepting applications for scholarships for M.A. in Humanities and Social Sciences. This is offered to provide critical ability to approach the world and its challenges.
Eligibility: Candidate holding graduation degree or waiting for their results of final year from any discipline, but secure 55% or equivalent in GPA or CPI in graduation to be eligible for this scholarship.
Prizes & Rewards: Candidates securing a seat will receive INR 5000 p.m., travel grant of up to INR 60K and hostel accommodation on sharing basis. Candidates belonging to reservation category can also apply based on the guidelines of UGC or Supreme Court of India.
Last Date to Apply: January 15, 2018
Application: Applications can be made online only.
Short Source URL: http://www.b4s.in/AJ/HAS3

Courtesy: www.buddy4study.com



365 రోజుల గిఫ్ట్!



న్యూ ఇయర్ అంటే ... నూతన అనుభవాలు, మరిన్ని విజయాలతో సరికొత్త జీవితాన్ని మన కిచ్చే సంవత్సరం అని అర్థం. కొత్త సంవత్సరం అంటే పిల్లల పండుగ కూడా. అంటే అడగకుం డానే లభించే ఈ 'ఏడాది కాలం' అనే విలువైన బహుమానాన్ని ఉపయోగించుకుంటే పిల్లల జీవితం పండుగ అవుతుంది. లేదా మరో ఏడాది దండగ అవుతుంది. అలా కాకూడదంటే కొత్త సంవత్సరం మొదలైన రోజే పిల్లలు మంచి నిర్ణయాలు తీసుకోవాలి. మరికొన్ని మంచి అల వాట్లు చేసుకోవాలి. అవేంటంటే...

కొత్త విషయాలు నేర్చుకోవడం!

పాటలు పాడటం, నచ్చిన ఆటల పోటీల్లో పాల్గొనటం, ఇష్టమైన పుస్తకాలు, వార్తాపత్రికలు చదవటం, చిన్నపాటి వ్యాయామాలు చేయటం ఇలా.. ఏవైనా మీకు నచ్చిన విషయాల మీద సమయం కేటాయించండి. దానికి సంబంధించి నిర్ణయం తీసుకొని పాటించాలి. దీనివల్ల కొత్త సంగతులు తెలుస్తాయి. ఆరోగ్యంగా ఉంటారు.

చదువుకు ఓటేయండి!

చదువులో మీకు ఇష్టమైన సబ్జెక్ట్‌ను బాగా నేర్చుకోండి. అలాగే కష్టంగా అనిపించే సబ్జెక్ట్‌ల మీద దృష్టి సారించి, మంచి మార్కులు తెచ్చుకోవడానికి ప్రయత్నించండి. దీనికోసం ఇంట్లో అమ్మ, నాన్న, అక్క, అన్నల సహాయం తీసుకోండి. అయినా ఇబ్బందిగా ఉంటే క్లాస్ టీచర్‌తో మాట్లాడండి. తరగతి పుస్తకాలకు మాత్రమే పరిమితమవకండి. మీకు నచ్చిన పుస్తకాలను ఎంచుకొని చదవండి. స్కూల్లో జరిగే వ్యాసరచన పోటీల్లో పాల్గొనండి.

ఆరోగ్యం జాగ్రత్త!

పిజ్జాలు, బర్గర్లు లాంటి చిరుతిండ్ల వల్ల ఆరోగ్యానికి హాని కలగటమే కాదు. దుబారా ఖర్చు పెరుగుతుంది. చిరుతిండ్లను మానేయాలని బంగా నిర్ణయించుకోండి. ఆరోగ్యంగా ఉంటారు. ఇంట్లో అమ్మ, నానమ్మలు వండిపెట్టిన అటుకులు, మురుకులలాంటి బలవర్ధకమైన , ఆరోగ్యకరమైన చిరుతిళ్లు తినండి. ప్రతిరోజూ వ్యాయామం చేయండి. చెమట పోసేదాక ఆటలాడండి. ఈత కొట్టటం, సైకిల్ తొక్కడం లాంటి పనులు తరుచూ చేయడం వల్ల వ్యాయామంతో పాటు ఆనందం మీ సొంతమవుతుంది.





ప్రకృతికి దగ్గరగా మెలగండి!

విద్యుత్తును పొదుపుగా వాడండి. అవసరం లేనప్పుడు ఫ్యాన్లు, లైట్ల స్విచ్‌లను ఆర్పేయండి. టీవీ చూడటం తగ్గించండి. పాఠశాలకు నడిచివెళ్లండి. దీనివల్ల ఖర్చు తగ్గుతుంది. పర్యావరణానికి మేలు చేసిన వారవుతారు. అలాగే మొక్కలు పెంచడం, పక్షులు, జంతువులను సాకడం లాంటి పనులు చేయండి. వీటితో స్నేహం వల్ల మీకు మంచి కాలక్షేపంతో పాటు సంతోషం లభిస్తుంది.

ఆనందంగా గడపండి!

ఎప్పుడూ చదువు, క్రమశిక్షణ అంటూ ఉంటే జీవితం బోర్ కొడుతుంది. మార్కులు అప్పటికప్పుడు సంతోషాన్నిస్తాయి. కానీ చిన్నతనంలో స్నేహితులతో కలసి ఆటలాడటం, ఈతకొట్టటం, ఇంట్లోవాళ్లతో కలసి సినిమాల కెళ్లటం, తిరునాళ్లలో తిరగటం లాంటివి ఎంతవయసు వచ్చినా తలుచుకున్నప్పుడల్లా ఆనందాన్ని పంచుతాయి. కాబట్టి వాటిని మిస్సవకండి.

హ్యాపీ న్యూఇయర్! ఆల్ ది బెస్ట్!!

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.గుర్రం

2.horse

3. घोड़ा



సామెతలు

- అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలు
- అడిగే వాడికి చెప్పే వాడు లోకువ



దారి కనుక్కోండి

పొడుపు కథలు


పళ్లున్నా నోరు లేనిది?

తెల్లని పోలీసుకు నల్లని టోపీ

పద్యం

చెప్పులోన రాయి చెవిలోన జోరీగ
కంటిలోని నలుసు కాలిముల్లు
ఇంటిలోని పోరు ఇంతింత గాదయా
విశ్వదాభిరామ వినురవేమ

భావం : చెప్పులో పడిన రాయి, చెవి దగ్గర జోరీగ, కంటిలో పడిన నలుసు, కాలికి గుచ్చుకున్న ముల్లు, ఇంట్లో తగువులు చెప్పలేని బాధ కలిగిస్తాయి.



బొమ్మ గీయండి


జంబ్లింగ్‌వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ARYE ▶ ....
2. ESFRH ▶ ....
3. ASTRT ▶ ....
4. PTYAR ▶ ....
5. ENFIDRS ▶ ....

జవాబులు

1. YEAR
2. FRESH
3. START
4. PARTY
5. FRIENDS




రంగులు వేయండి

సూక్తి

జీవితంలో కోట్లు సంపాదించినా కలగని ఆనందం ఒక మంచి మిత్రుడు దొరికినప్పుడు కలుగుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణన్



చుక్కలు కలపండి



లక్ష్మీకళ సినిప్రైడ్ ఎ/సి - మూసాపేట్
BVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్
మరియు మీ అభిమాన థియేటర్లలో SARTHAK MOVIES



దేవి 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15
వెంకటాద్రి 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
Cinepride - మూసాపేట్ 11.30,2.30
PVR - కూకట్‌పల్లి 11.00 AM
11.00,2.00,6.00,9.00
Asian - ఉప్పల్ 10.30AM
వెంకటరామ - వరంగల్
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం
శివ - కరీంనగర్
తిరుమల (విఆర్‌డిఆర్)
70 ఎంఎం ఎ/సి - సూర్యాపేట
శకుంతల - కోదాడ
SBK FILM CORPORATION 9550819036 / 9866177475

SUPER HIT...నేడే చూడండి



శ్రీమయూరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శివపార్వతి - కూకట్‌పల్లి 1130,2.30,6.30,9.30
PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ - 11.00,5.00,11.00
PVR మాదాపూర్ 11.00,7.45
PVR - బంజారాహిల్స్ 1.00PM
PVR పంజాగుట్ట 1.30,7.20
PVR కూకట్‌పల్లి 11.20,4.20,10.40
INOX బంజారాహిల్స్ - 11.15,7.50
INOX కాచిగూడ - 1.15,4.05
అమీర్‌పేట్ - 11.15,4.50
లియోనియో - శామీర్‌పేట్ 4.30PM
Cinépolis కూకట్‌పల్లి - 1.20,7.35
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 1.20,7.35
Cinépolis అత్తాపూర్ - 4.40,10.50
TIVOLI సికింద్రాబాద్ - 10,45,4.30
Cine Planet కొంపల్లి - 10.40,1.35,7.30

లక్ష్మీకళ - మూసాపేట్ 11.00,2.30,6.30,9.30
సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.30,2.30,6.30,9.30
శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.30,8.00
T - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 1115,6.15,9.15
ASIAN 10.35,1.35,7.35,10.35
ASIAN కూకట్‌పల్లి - 4.20,10.30
ASIAN అత్తాపూర్ - 10.40,1.30,10.35
ASIAN RADHIKA కాప్రా - 10.30,7.25PM
ASIAN దిల్‌సుఖ్‌నగర్ - 6.15PM
Cinetown మియాపూర్ 11.00,2.30,6.00
BVK MULTIPLEX ఎల్.బి.నగర్ 10.50,4.30
ASIAN ఎ/సి - చింతల్ - 2.30PM
ASIAN హన్మకొండ 10.20,1.25,7.20
GEETHA ASIAN నిజామాబాద్ 10.40,4.30
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15 PM
కుమార్ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
సంతోష్ 35 - అబిడ్స్ 11.00,2.00,6.00,9.00
అంజలి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
అంబ - మెహదీపట్నం 11.30,2.30,6.30,9.30
శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.30,2.30,6.15,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 6.00 PM
విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
సాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00
యాదగిరి - సంతోష్‌నగర్ 11.00,2.00,6.00,9.00
కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
మెట్రో - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

లక్ష్మణ్ ఎ/సి - వరంగల్
కిన్నెరసాని ఎ/సి - ఖమ్మం
వెంకటసాయి - కరీంనగర్
బాలాజీ - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - నల్గొండ
అశోక - నిజామాబాద్
సాగర్ డీలక్స్ - మెదక్
మయూరి - మంచిర్యాల
నటరాజ్ - జగిత్యాల
లక్ష్మి 70 ఎ/సి - సిరిసిల్లా
హరిహర - జమ్మికుంట
విశ్వరూప - కొత్తగూడెం
శాంతి ఎ/సి - పాల్వంచ
గోపాలకృష్ణ - భద్రాచలం
లలిత ఎ/సి - ఇల్లందు
సత్యభాస్కర్ - మణుగూరు
బాలాజీ ఎ/సి - దమ్మపేట
నర్సింహ ఎ/సి - ఎన్కూర్
బాలాజీ ఎ/సి - సిద్దిపేట
అనురాగ్ - జహీరాబాద్
సంతోష్ - రామాయంపేట్
పరమేశ్వరి - షాద్‌నగర్
రంగా ఎ/సి - వనపర్తి
నవరంగ్ ఎ/సి - గద్వాల్
రామకృష్ణ - నాగర్‌కర్నూల్
రాఘవేంద్ర - జడ్చర్ల
అశోక ఎ/సి - కల్వకుర్తి
లక్ష్మి ఎ/సి - అచ్చంపేట్
మహేశ్వరి - నారాయణ్‌పేట్
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
సత్యసాయి - కొల్లాపూర్
వెంకటేశ్వర - ఆమన్‌గల్
శ్రీమాధవ్ ఎ/సి - ఐజా
రాఘవేంద్ర - మక్తల్
రాఘవ - మిర్యాలగూడ
సాయికృష్ణ ఎ/సి - కోదాడ
అలంకార్ - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్
శ్రీనివాస ఎ/సి - తాండూరు
భవాని ఎ/సి - పరిగి
కృష్ణ కళామందిర్ - జనగాం
రాంరాజ్ కళామందిర్ - నర్సంపేట్
ఆనంద్ - భూపాల్‌పల్లి
అన్నపూర్ణ ఎ/సి - చేల్పూర్
భారతీయ - వర్ధన్నపేట
వెంకటేశ్వర - తొర్రూర్
వెంకటేశ్వర - బాన్సువాడ
మెహర్‌రంగా - పసర
ఎస్‌ఎన్‌టి - రాయచూర్
శాంభవి - ఖాజిపేట్
సత్యనారాయణ - చండూర్
శ్రీనివాస - మహబూబాబాద్
కాకతీయ - పరకాల
మణికంఠ - చేవెళ్ళ
శ్రీనివాస - నర్సాపూర్
వెంకటేశ్వర - నారాయణఖేడ్
అమర్ - గంగావతి
వెంకటేశ్వర - మరిపెడ
శ్రీనివాస ఎ/సి - కడ్తాల్
వెంకటేశ్వర - అశ్వరావుపేట్
లక్ష్మీశ్రీనివాస - మదిర
సాయికృష్ణ - మెట్‌పల్లి
సాయిబాబా - హుజూర్‌నగర్
వెంకట్రామ - అశ్వారావుపేట
నటరాజ్ - సంగారెడ్డి

ASIAN ENTERPRISES
ASIAN ENTERPRISES RELEASE

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00 | SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00

PRASADS 10.00,12.45,3.30,4.45,8.30,11.00
PVR 10.00,1.05,4.10,7.15,10.20
PVR బంజారాహిల్స్ 10.15,7.45,11.00
PVR 10.05,1.25,4.20,7.55,10.50
PVR 10.05,11.05,1.10,4.50,7.55,10.30,11.00
INOX 9.30,12.15,4.30,7.30,10.30

INOX 10.00,1.40,4.15,7.20,10.40
Cinemax Ameerpet 11.30,1.30,7.45,10.45
Cinemax Shamshabad 10.00,4.15,7.30,10.30
Cine Planet 10.30,1.20,4.20,7.20,10.10
Cinépolis 10.15,1.50,4.30,7.10,10.45
Cinépolis 9.45,1.10,3.55,7.55,10.15

Cinépolis Attapur 10.20,1.20,4.10,7.50,10.00
TIVOLI సికింద్రాబాద్ 1.50,7.50,10.40
దిల్‌సుఖ్‌నగర్- 1.30,4.30,7.30,11.00
ఎ/సి - 11.00,6.00,9.15
ASIAN 10.30,1.40,4.20,7.30,10.20
ASIAN కూకట్‌పల్లి - 10.30,4.30,7.20,10.20

Cinepride మూసాపేట - 11.30,2.30,6.30,9.30
ASIAN 10.45,1.40,4.20,7.35,10.10
ASIAN RADHIKA 10.45,1.40,7.35,10.15
ASIAN SHIVA GANGA ఎ/సి - 11.15,2.00,6.00
Cinetown సినీటౌన్ - 11.00,6.00,9.15

MULTIPLEX 11.00,1.45,4.45,7.45,10.45
ASIAN SHAH చింతల్ - 2.15,9.15
ASIAN శ్రీదేమి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
పద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15
సుష్మ - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
గెలాక్సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

SVసినీపార్క్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
గణేష్ - శంషాబాద్ 11.15,2.15,6.15,9.15
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | SVC దేవి ఎ/సి - జనగాం | SVC రామకృష్ణ - షాద్‌నగర్ | SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
అశోక - హన్మకొండ
సన్ సినిమా - కమలాపురం
ప్రారంభ చిత్రం
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - ఖాజీపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి - మర్రిపెడ
శ్రీలక్ష్మి - డోర్నకల్
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
తిరుమల - ములుగు
బాలాజీ - చేర్యాల
వెంకటేశ్వర - ఏటూరునాగారం
సూర్య కెఎం - నెక్కొండ
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మిశ్రీనివాస - ములుగుఘన్‌పూర్

ఖమ్మం
వినోద - ఖమ్మం
దుర్గా - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయి బాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయిసుమన్ - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలెస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజి - నేలకొండపల్లి
శివం ఎ/సి - సారపాక
శ్రీదుర్గ ఎ/సి - బోనకల్
జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
మహేశ్వరి - రాయకల్
శారదా పిక్చర్ ప్యాలెస్ - కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
వెంకటేశ్వర - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్

నిజామాబాద్
విజయ - నిజామాబాద్
ప్రియా - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
సుదర్శన్ - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట
మహేశ్వరి - బాన్సువాడ
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
శివసాయి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకటరమణ - మక్తల్
లక్ష్మి ఎ/సి - కోస్గి
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్
రాఘవేంద్ర - దేవరకద్ర
వెంకటేశ్వర - పెబ్బేరు

నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
2K Projectionతో ప్రారంభం
కిషోర్ - సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
భద్రాద్రి - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా - చిట్యాల
లక్ష్మి ఎ/సి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి
వెంకటేశ్వర - వలిగొండ
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచెర్ల
తారా సినిమా - మోత్కూరు

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
తిరుమల - సిసి నస్పూర్
కమల ఎ/సి - భైంసా

మెదక్
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామా - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మల్లేశ్వరి -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
వెంకటేశ్వర - తూప్రాన్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి
శ్రీనివాస - దుబ్బాక

రంగారెడ్డి
సినిమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర ఎ/సి - తాండూర్
శారదా ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
కూడలిసంఘమేశ్వర - సింధనూర్
సవిత - దేశాయ్ క్యాంప్
అపర్ణ 70 ఎ/సి - మాన్వి
ఆనంద్ ఎ/సి - దేవదర్గ



ఆర్డీవో క్యాంపు కార్యాలయంలో

నూతన సంవత్సర వేడుకలు



ముగ్గులతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతున్న మహిళలు

మెదక్ అర్బన్, డిసెంబరు 31: మెదక్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. శని వారం రాత్రి ఆర్డీవో మెంచు నగేష్ కుటుంబ సభ్యులు వేడుకల్లో మునిగితే లారు. మహిళలు రంగురంగుల ముగ్గులతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. అనంతరం ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపు కున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మెంచు నగేష్ మాట్లాడుతూ, నూతన సంవత్సం ప్రజలు సుఖసంతోషాలతో నిర్వహించుకోవాలని కోరారు.



కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్న బేకరీ



మెదక్ పట్టణంలో యువకుల ఉత్సాహం

వాహనాల తనిఖీలో 60 కేసులు

హత్నూర, డిసింబరు 3: మెదక్ జిల్లా హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో హత్నూర పోలీసులు ఆదివారం రాత్రి వాహనాల తనిఖీ నిర్వహించారు. మొత్తం 60కేసులు నమోదు చేయగా, అందులో 10డ్రంకెన్ డ్రైవ్, 50మోటార్ వెహికిల్ యాక్ట్ కేసులున్నాయని జిన్నారం సీఐ వెంకటేశం తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని అయన హెచ్చరించారు.



వాహనాల తనిఖీలో పోలీసులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 2, 3

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తి చేస్తారు. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, బోధనారంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మిథునరాశి: (మే21-జూన్21): నిర్ణయాలను సమీక్షించుకుంటారు. పెట్టుబడులు, బీమా, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై నిర్ణయానికి వస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. విలువైన వస్తువులు కొనుగోలులో జాగ్రత్త అవసరం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): రాజకీయాలు, సినిమా, టెలివిజన్ రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామి వ్యవహారశైలి ఆవేదన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక, సాహితీ ప్రముఖుల్ని కలుసుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): వృత్తిపరమైన సమావేశాలలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. హోటల్, ఆస్పత్రులు, బ్యాంకులు, సహకార సంఘాల ఉద్యోగులకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. విందు వినోదాలకు ఖర్చులు అధికం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. పదవులు లభిస్తాయి. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఏర్పాట్లు చేసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం. కీలక సమాచారం అందుకుంటారు. రియల్‌ఎస్టేట్, ఫర్నిచర్ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఫీజులు, స్టేషనరీ కొనుగోలుకు నిధులు సర్దుబాటవుతాయి. పెట్టుడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. పూర్వమిత్రులను కలుసుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం. భాగస్వామ్యాలు లాభిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): కొత్త ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తారు. వైద్యం, యోగ, ధ్యానాలు, ఆహార నియమాలపై దృష్టి పెడతారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక నిర్ణయాలకు తగిన సమయం కాదు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విద్యార్థులకు శుభప్రదం. విదేశీ విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. ప్రియతములకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): భూమి లావాదేవీలకు అనుకూలం, నిర్మాణరంగం వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడి నెలకొంటుంది. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లలో అసౌకర్యం కలగవచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మము కాపాడు మల్లన్నా..



మల్లన్నను వేడుకుంటున్న యువతి

చేర్యాల, డిసెంబరు 31: కోరమీసాల కొమురవెల్లి మల్లన్నను దర్శించుకునేందుకు ఆదివారం వందలాదిమంది భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాలు రద్దీగా మారాయి. తలనీలాలు సమర్పించి ఆలయ కోనేరులో స్నానమాచరించిన అనంతరం భక్తులు మల్లన్నకు బోనం నివేదించి పట్నాలు వేశారు. స్వామివారిని దర్శించుకుని బండారి, పట్టువస్త్రాలు, ఒడిబియ్యం అందించి మొక్కులు తీర్చుకున్నారు. తమ కోరికలు నెరవేర్చమని వేడుకుంటూ ఆలయ ప్రాంగణంలోని గంగరేగుచెట్టుకు ముడుపులు కట్టారు. అలాగే మల్లన్న సహోదరి ఎల్లమ్మ తల్లికి కల్లుశాఖ పెట్టి బోనం నివేదించి ఒడిబియ్యం పోసి వేడుకున్నారు. సంవత్సరాంతం కావడంతో భక్తులు అధికసంఖ్యలో తరలిరావడంతో క్యూలైన్లలో భక్తులు బారులుతీరి పడిగాపులు కాశారు. ఆర్జితసేవలు, మొక్కుబడులు, ప్రసాద విక్రయాలు, వసతిగదుల అద్దె తదితరాల ద్వారా సుమారు రూ.5లక్షలు ఆదాయం సమకూరినట్లు ఆలయవర్గాలు తెలిపాయి. భక్తులకు ఇక్కట్లు కలగకుండా ఉండేందుకు సూపరింటెండెంట్లు నీల శేఖర్, రావుల సుదర్శనం, ఉద్యోగులు బత్తిని పోచ య్య, మ్యాకల పోచయ్య, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.



పట్నం వేసి మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు





బంగారు తెలంగాణ సాధనే లక్ష్యం

పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరుతున్న అమీన్‌పూర్ సర్పంచ్ మంజులచంద్రశేఖర్

పటాన్‌చెరు, డిసెంబరు 31: టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో పెద్ద ఎత్తున చేరుతున్నారని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెంమహిపాల్‌రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ ఇన్‌చార్జి సర్పంచ్ మంజుల చంద్రశేఖర్ తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి సమక్ష్యంలో టీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి టీఆర్‌ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యాభై ఏళ్లలో శిథిలమైన తెలంగాణను టీఆర్‌ఎస్ ప్రభుత్వం నాలుగేళ్లలో పునరుద్ధరించింది అన్నారు. సమైక్య పాలనలో దారుణమైన వివక్షకు గురైన తెలంగాణా అన్ని రంగాల్లో వెనుకబడిందన్నారు. అనేక త్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణ ఇప్పుడిప్పుడే అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. బంగారు తెలంగాణ సాధనే లక్ష్యంగా సీఎం కేసీఆర్ అనుక్షణం కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు దేశవ్యాప్తంగా అద్భుతమైన స్పందన వస్తోందన్నారు. అభివృద్ధికి ఆకర్శితులై ఇతర పార్టీల నుంచి టీఆర్‌ఎస్‌లోకి వస్తున్నారన్నారు. మెదక్ ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను జోడుగుర్రాల స్వారీగా పరిగెత్తిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. టీఆర్‌ఎస్‌లో చేరిన అమీన్‌పూర్ సర్పంచ్ మంజులచంద్రశేఖర్‌కు సముచిత స్థానం కలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు శ్రీశైలంయాదవ్, యదగిరియాదవ్, కార్పొరేటర్లు అంజయ్యయాదవ్, సింధుఆదర్శరెడ్డి, నాయకులు గాలి అనిల్‌కుమార్, తుమ్మల పాండురంగారెడ్డి, ఏనుగు నర్సింహరెడ్డి, నందారంనర్సింహగౌడ్, నగేష్‌యాదవ్, విజయ్‌కుమార్, ఎంపీటీసీలు అనిల్, బాల్‌రాజ్, కొల్లూరుమల్లేష్, వడ్లకాలప్ప పాల్గొన్నారు.

బహుమతులను ప్రదానం చేసిన ఎమ్మెల్యే

పటాన్‌చెరు, జిన్నారం మండలాలకు చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఆదివారం ఫ్రెండ్లీ 2020 క్రికెట్ మ్యాచ్ ఆడారు. ఇందులో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన పటాన్‌చెరు జర్నలిస్టు జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 140 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఆనంతరం బ్యాటింగ్ దిగిన జిన్నారం జట్టు కేవలం 15 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 146 పరుగులు చేసి విజేతగా నిలిచింది. ఈ జట్లకు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి బహుమతులను అందజేశారు.

పద్మశాలీలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి

పద్మశాలీ సమాజికవర్గం ఆర్థికంగా, రాజకీయంగా ముందడుగు వేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం బీరంగూడ మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేనేత సహకార సంఘాల ద్వారా అందిస్తున్న సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకొని వ్యాపారంలో అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పద్మశీలి సంఘం నాయకులు మాకం మల్లేష్, టీఆర్‌ఎస్ నాయకులు యాదగిరియాదవ్, పాండురంగారెడ్డి, రాములుగౌడ్, బాల్‌రాజ్, వడ్లకాలప్ప, ఏనుగునర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.